



# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 21 | సంచిక : 360 వెల : 4 శనివారం 07 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబర్ 6:** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్

మిగతా 2లో...

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

- అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ : మాజీ సీఎం కేసీఆర్



వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

- చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం



వివరాలు 2లో



వివరాలు 2లో

## సచివాలయంలో 9న విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

- ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్
- పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్
- పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



/హైదరాబాద్, డిసెంబర్ 6: ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్. పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ,

మిగతా 2లో...

## టీజీపీఎస్సీ పదవి బాధ్యతలు స్వీకరించిన బుర్ర వెంకటేశం....



వివరాలు 2లో

## గ్రూప్-1 పరీక్షల రద్దు కుదరదు

- తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట
- పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమన్న ధర్మాసనం



**హైదరాబాద్, డిసెంబర్ 6:** గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించినట్లయింది. ప్రభుత్వం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని కొంతమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును అభ్యర్థులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని తెలిపింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని ధర్మాసనం పేర్కొంది. కోర్టుల నిర్ణయంతో నియామకాల్లో జాప్యం జరుగుతుందని తెలిపింది. మెయిన్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి పచ్చజెండా ఊపింది.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

- ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డిని కస్టడీకి అనుమతించిన కోర్టు - నేడు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలించనున్న పోలీసులు

/హైదరాబాద్, డిసెంబర్ 6: వికారాబాద్ జిల్లాలోని లగచర్ల దాడి కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. నరేందర్ రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటి షన్‌ను విచారించిన న్యాయస్థానం నరేందర్ రెడ్డిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆయన ప్రస్తు తం చర్ల పల్లి జైల్లో ఉన్నారు. అతనిని రేపు చర్లపల్లి జైలు నుంచి వికారా బాద్‌కు తరలిస్తారు. రెండు రోజుల పాటు అక్కడ ప్రశ్నిస్తారు.

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు రేవంత్ రెడ్డికి ఆహ్వానం

/హైదరాబాద్, డిసెంబర్ 6: తెలంగాణ ముఖ్యమంత్రిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహి ంచే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు. ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహి ల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుం భమేళాకు ఆహ్వా నించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘమాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

## సచివాలయంలో 9న విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్, డిసెంబర్ 6: తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తా మన్నారు. సచివా లయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

## టీజీపీఎస్సీ పదవి బాధ్యతలు స్వీకరించిన బుర్ర వెంకటేశం....

/హైదరాబాద్, డిసెంబర్ 6:నిరుద్యోగులు, ఉద్యోగస్తుల కోసం టోల్ ఫ్రీ నంబర్ అమ ల్లోకి తెస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం చెప్పారు. ఇవాళ కమిషన్ భవనంలో ఆయన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించా రు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.. ఈ పదవిలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. తాను ఐదున్నరేండ్ల పాటు పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని, అందరూ బాగా చదుకొని ధైర్యంగా పరీక్షలు రాయాలని అన్నారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పి స్తామని మాయమాటలు చెబితే నమ్మొద్దని, పోలీసు లకు ఫిర్యాదులు చేయాల ని చెప్పారు. పరీక్షల నిర్వ హణను స్పీడప్ చేస్తామని చెప్పారు. తనకు ఐఏఎస్ లో 15 వ ర్యాంకు వచ్చింద ని గుర్తు చేశారు. తనకు ఇంకా మూడున్న రేండ్లు సర్వీసు ఉన్నా నిరుద్యోగుల కోసం టీజీపీ ఎస్సీ చైర్మన్ గా జాయిన్ అయ్యానని అన్నారు. రాష్ట్రంలో మరిన్ని ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని వివరిం చారు. తన కలను ఎలా సాకారం చేసుకున్నానో.. నిరుద్యోగు ల కలను అదే విధంగా సాకారం చేస్తానని చెప్పారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాధ్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

- అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం కేసీఆర్

/హైదరాబాద్, డిసెంబర్ 6: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప



చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

## 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

(మొదటి పేజీ తరువాయి)

మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివాని సింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సి పాలిటీ లో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి. విలీన ప్రక్రియతో రెండు, మూడు నెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

- ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నిర్బంధాలా?
- నామ్మీద అక్కసుతో సచివాలయం గేట్లు కూడా తెరవడం లేదు : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహనీయున్ని నిర్భంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు.

## రేవంత్ రెడ్డి హోదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

- చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం



హైదరాబాద్, డిసెంబర్ 6: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హోదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళు లర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

- ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



/హైదరాబాద్, డిసెంబర్ 6: డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.

## భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ఘన నివాళి



**విస్సన్నపేట :న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండల అంబేత్కర్ కూడలిలో మానవాళి మనుగడకు దిక్సూచిగా నిలువెత్తు నిదర్శనమై దశ దిశ చూపిస్తున్న నిగర్వి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించిన స్థానిక వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి ఆ మహానుభావుడను కొనియాడారు,ఈ కార్యక్రమంలో తెలుగు సాహితీ వేత్త,విరామ కళాశాల ప్రథమ ఉపాధ్యాయులు,వైఎస్ఆర్సిపి ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ముంగా జయరాజు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రజాస్వామిక దేశాలలో పెద్దదైన భారతదేశానికి రాజ్యాంగం రాసే శక్తి ఒక్క భరతమాత ముద్దుబిడ్డ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి మాత్రమే సాధ్యమైందనీ ప్రపంచ మేధావులంతా తన కన్నా గొప్ప జ్ఞాన సంపన్నుడైన మేధావిగా గుర్తించి ఇప్పటికి ఇంగ్లాండ్, అమెరికా,బ్రిటన్,కెనడా,న్యూజిలాండ్ వంటి ఇత్యాది అనేక దేశాలలో ఉన్న మొత్తం ప్రపంచంలో ఆరు ఖండాల్లో అంబేత్కర్ అనే మహానుభావుడి విగ్రహాలు ఉండటం యావత్ ప్రజలు చేసుకున్న పుణ్యం అని, ఇది ముఖ్యంగా భారతదేశం చేసుకున్న పుణ్యం అని, ప్రపంచ 196 దేశాలలో 168 దేశాలలో అంబేద్కర్ యొక్క జీవితాన్ని తెలుసుకుని దైవ సంభూతుడుగా భావించి సాక్షాత్ దైవ సంభుతుడిగా గౌరవిస్తూ అంబేత్కర్ విగ్రహాలను నెలకొల్పి ఈరోజు ఘన నివాళులర్పించడం అనేది వారి కీర్తి కిరీటానికి నిదర్శనం అని,ఇలాంటి కీర్తి ఏ నాయకుడికి లేదు,ఇకపై కూడా రాదని ఇంతటి కీర్తి కి అర్హత కలిగిన ఒకే ఒక్క వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమే అని తెలుపుతూ ఇది అక్షర జ్ఞానం వలన మాత్రమే సాధ్యమైందని ఆయన మహనీయుడిని కొనియాడారు.అనంతరం ప్రముఖులు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడటం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు,రెడ్డి శ్రీనివాసరావు,ఎంపీటీసీ గద్దల మల్లయ్య,మాజీ సర్పంచ్ పల్లెపం లక్ష్మయ్య,కోపల్లి శ్రీకర్,జయకర్,దస్తగిరి,ఎంపిటిసి జాఫర్,టైలర్ బాజీ,నాంచారయ్య, బోణం మహేశ్వరరావు,రెడ్డి నటరాజ్,సేకు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సమాజ నిర్మాణమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామూహిక పుస్తక పఠనం కార్యక్రమం**
**జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్**



**వర్ధన్నపేట, డిసెంబర్ 6 (న్యూస్ 9):-** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అనంతరం వర్ధంతిని పురస్కరించుకొని సామూహిక పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించి జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆర్ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్ , మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి నిజమైన నివ్వాలని ప్రజాస్వామ్య వాదాన్ని పరిరక్షణ కొరకై విద్యావంతులు మేధావులు కృషి చేయాలని దళిత బహుజనల రాజ్యాధికారం కొరకై అహర్నిశలు శ్రమించాలని అన్నారు డాక్టర్ బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల వారికి తెలియజేసే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాల స్థాయిలలో విద్యార్థులకు రాజ్యాంగం పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పట్ల అవగాహన కొరకై ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో సామూహిక పుస్తక పఠన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్ , అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి , తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, చింత మురళి, రామారపు పర్వతాలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ సూచనలను అనుసరించి, న్యాయ సేవా సదన్ లో మహిళలా చట్టాలు

**వరంగల్:** మహిళలు, బాలికల సంక్షేమం విషయం పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి మహిళా సహాయ కమిటీలకు వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ లో ఏర్పాటు చేసిన క్షేత్ర సందర్శన కార్యక్రమంలో ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్ పాల్గొని మాట్లాడుతూ "మహిళలు కుటుంబం లోని అందరి శ్రేయస్సు కోసం ఆలోచిస్తారని, భాద్యతలు, పనులతో కష్టపడతారని గుర్తు చేసారు. మరి అలాంటి మహిళలు తమ నైపుణ్యాలు, విద్య మీద దృష్టిపెట్టాలని సూచించారు.





తప్పనిసరిగా వ్యక్తిగతం, సామాజిక, ఆర్థిక, అభివృద్ధి సాధించాలని అన్నారు. గ్రామాలలో మహిళ లు సమస్య లను కూడా ఎదుర్కొనే విధంగా ఉండాలని, మీరు కమిటీల ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సమస్య లలో ఉన్న మహిళలకు అండగా చట్టాలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థ లు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. మహిళ లపై హింస సమాజంలో, కుటుంబంలో, పనిచేసే చోట జరుగుతున్న ప్పటికీ మహిళలు మౌనం గా భరిస్తున్నారని అన్నారు. సమస్యలలో, హింసకు గురైన మహిళలకు మనం ఉన్నామనే ధైర్యం ఇవ్వాలని అన్నారు. సమాజం లో మహిళపై హింసను సహించకుండా ఎదిరించినప్పుడే హింస ను నివారించవచ్చు అని అన్నారు. ఎటువంటి న్యాయ సహాయ సహకారాలకైనను న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, న్యాయం పొందవలసిందిగా కోరారు మరియు మహిళా చట్టాలు, డి.ఎల్.ఎస్.ఏ. ఉచిత న్యాయ సహాయం ఎవరికీ అందిస్తుందో వివరించారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డా. పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ మహిళలకు సహకరించే వ్యవస్థలపై అవగాహన ఉన్నప్పుడే పరిష్కారం సాధ్యం అని అన్నారు. న్యాయ పరం గా చట్టాలు, అత్యవసర పరిస్థితులలో రక్షణ, ఆశ్రయం కల్పించే వ్యవస్థ లు ఉన్నాయని వీటి ఆధారం తో మహిళలు మంచి భవిష్యత్ ఏర్పర్చుకోవాలని అన్నారు. సర్వోదయ సంస్థ స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ సహకారం తో హనంకొండ జిల్లాలో సఖి కేంద్రం ను నిర్వహిస్తు భాధిత మహిళలకు అండగా నిలుస్తోంది అని, గీసుగొండ, సంగెం మండలం లో గ్రామస్తాయి లో ప్రజలకు లింగాధారిత హింస పై అవగాహనా కల్పించి, సహకా ర వ్యవస్థ లను తెలియజేసి హింసా రహిత సమాజ ఏర్పాటు కు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో గీసుగొండ మహిళా సహాయత కమిటీ సభ్యులు, సర్వోదయ సంస్థ నుండి కవిరాజ్, ఇందిర, రవీందర్, అక్తర్, వనిత పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్ కు నివాళి

**కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దయాకర్**



**వర్ధన్నపేట, డిసెంబర్ 6 (న్యూస్ 9):-** అట్టడుగు వర్గాల ఐక్యతలోని అంబేద్కర్ ఆశయాలు ఉన్నాయని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షు ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ పిలుపునిచ్చారు.శుక్రవారం పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దయాకర్ మాట్లాడుతూ. అట్టడుగు వర్గాలను ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని విమర్శించారు.మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని పేర్కొన్నదని చెప్పారు అంబేద్కర్ ను ప్రపంచమంతా కీర్తిస్తుండగా జ్ఞాన సంపన్నుడిగా కీర్తిస్తుంటే మనదేశంలో ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ ఆయనను కించపరుస్తున్నారని విమర్శించారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమాన అన్యాయం ఉండకూడదన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు నేటి బిజెపి సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని తద్వారా రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ ఆబర్ల రాజు, ఏకాంబరం, సిఐటియు మండల అధ్యక్షులు నకరికంటి రామచందర్, ఒగ్గు వెంకటేష్ పసునూరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళి



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలంలోని అంబేత్కర్ సెంటర్ నందు జై భీం క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు రావణబ్రహ్మ రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట అంబేద్కర్ సెంటర్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఎస్సీ కులాలకు మాత్రమే మేలు చేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,అంబేద్కర్ భారతదేశంలో ఉన్న అందరికీ అన్ని హక్కులు కల్పించిన మహనీయుడని ఈ దేశంలో సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం అందరికీ అందేలా రాజ్యాంగాన్ని రూపొందించి తన జీవితాన్ని ఈ దేశం యొక్క క్షేమం కోసం ధార పోసిన మహోన్నతమైనటువంటి వ్యక్తి భారతరత్న అంబేద్కర్ అని తెలియచేసారు,అంబేద్కర్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నానని అలాగే భారతదేశ కరెన్సీ పైన అంబేద్కర్ యొక్క ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమం లో జై భీం క్షేత్రం సభ్యులు అంబేత్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట, డిసెంబర్ 6 (న్యూస్ 9):-** వరంగల్ ములుగు రోడ్డు వెంకటేశ్వర గార్డెన్స్ నందు హైదరబాద్ కొంపెల్లి ప్రాంతానికి చెందిన ఈనాడు ప్రెస్ రిపోర్టర్ నర్సింహులు కుమారుడు సాయి కిరణ్ - అలేఖ్య ల మరియు మాజీ ఎంపిపి కట్ల మనోజ్ రెడ్డి గారి కుమార్తె రాధా సువిధ రెడ్డి- అవినాష్ రెడ్డి ల మరియు వరంగల్ ఉర్సుగుట్ట నాని గార్డెన్స్ లో ఐనవోలు మండల పరిధిలోని నందనం గ్రామానికి బుర్ర రాజుకుమార్ గౌడ్ గారి కుమార్తె రుచిత - శ్రావణ్ ల మరియు. పున్నెల్ క్రాస్ లోని సత్యసాయి గార్డెన్స్ నందు ఐనవోలు మండల పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన ఎస్సై గోనె రఘురెడ్డి - రవళిక రెడ్డి ల మరియు ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామానికి సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త రావుల రాజు గారి చెల్లెలు మాధవి - కార్తీక్ ల మరియు ములుగు రోడ్ వజ్ర గార్డెన్స్ నందు జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి గారి తమ్ముడు కర్ర మనోజ్ రెడ్డి - వంశీప్రియ ల మరియు 2వ డివిజన్ పెగడపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి తిరుపతి యాదవ్ - ప్రేమలత ల వివాహ మహోత్సవాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**

తిరువూరు నియోజకవర్గ విస్సన్నపేట మండల కేంద్రమైన అంబేత్కర్ సెంటర్ లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పూలమాలలతో సత్కరించి ఘన నివాళులు అర్పించడం జరిగింది,

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల విక్ష అంటరానితనం ఖండించిన మహోన్నతుడు బడుగు బలహీవర్గాల అభ్యున్నతికి నడుము బిగించి ఉద్యమాన్ని ప్రారంభించిన గొప్ప వ్యక్తి మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారతీయ జనతా పార్టీ నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులపాక బాబు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా కమలాకర్, విస్సన్నపేట మండల అధ్యక్షులు లాంకొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్ కు నివాళి

**కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దయాకర్**

**వర్ధన్నపేట, డిసెంబర్ 6 (న్యూస్ 9):-** అట్టడుగు వర్గాల ఐక్యతలోని అంబేద్కర్ ఆశయాలు ఉన్నాయని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షు ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ పిలుపునిచ్చారు.శుక్రవారం పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దయాకర్ మాట్లాడుతూ. అట్టడుగు వర్గాలను ఐక్యం



కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని విమర్శించారు.మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని పేర్కొన్నదని చెప్పారు అంబేద్కర్ ను ప్రపంచమంతా కీర్తిస్తుండగా జ్ఞాన సంపన్నుడిగా కీర్తిస్తుంటే మనదేశంలో ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ ఆయనను కించపరుస్తున్నారని విమర్శించారు. అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమాన అన్యాయం ఉండకూడదన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు నేటి బిజెపి సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని తద్వారా రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ ఆబర్ల రాజు, ఏకాంబరం, సిఐటియు మండల అధ్యక్షులు నకరికంటి రామచందర్, ఒగ్గు వెంకటేష్ పసునూరి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సభలో రాజ్యాంగం ఒక్కటే ఈ దేశానికి రక్ష అని, రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్

**వర్ధన్నపేట, డిసెంబర్ 6 (న్యూస్ 9):-** పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఈరోజు అంబేద్కర్ వర్ధంతిని పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మరియు ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, విశిష్ట అతిదులుగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ , పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు , ఆర్ కే ఘనపూరం అడ్వకేట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ఒక్కటే ఈ దేశానికి రక్ష అని, రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు



నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతి లాబోతు శివాని (10%ష్ట్ర%) కేజిబివి పర్వతగిరి, ద్వితీయ బహుమతి మాలోత్ యాకుబ్ (10%ష్ట్ర%) జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి తృతీయ బహుమతి ఏ మానస (9%ష్ట్ర%) పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ కన్సోలేషన్ బహుమతి భూక్య హారిక జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి ఆంగ్ల విభాగంలో ప్రథమ బహుమతి దొడ్డ శ్రావణి (10) ఆర్డిఎఫ్ కల్లెడ ద్వితీయ బహుమతి ఎం. కారుణ్యశ్రీ ( ట్రైబల్ స్కూల్ సోమారం) తృతీయ బహుమతి డి అమృత వర్షిని (9%ష్ట్ర%) ఆర్డిఎఫ్ రోల్లకల్, కన్సోలేషన్ బహుమతి అర్షం సహస్ర ( 10) లయోలా స్కూల్ విజేతలుగా నిలిచారు. విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతి అందించడం తో పాటు శాలువా మేమోంటో తో వేదిక మీద సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య, పర్వతగిరి అంబేద్కర్ సంఘం నాయకులు అర్షం దర్గస్వామి, బరిగేల వెంకటేశ్వర్లు, బోట్ల చిన్న వెంకటేశ్వర్లు, సింగారపు రమేష్ , చిన్నపెల్లి శ్రీనివాస్ , బొట్ల మధు, బోట్ల శ్రీకాంత్, జిల్ల అనీల్ , కృష్ణ, ఇతర అంబేద్కర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పేలుడు.. ఒకరికి తీవ్ర గాయాలు




**హైదరాబాద్:** నగర శివార్లలోని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పేలుడు కలకలం సృష్టించింది. శుక్రవారం ఉదయం స్టేషన్ ఆవరణలోని రికార్డులు భద్రపరిచే గదిలో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. చెత్తను శుభ్రం చేస్తుండగా ఒక్కసారిగా పేలడంతో రికార్డ్ రూమ్ రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో జీఎంఆర్ సంస్థకు చెందిన పారిశుధ్య కార్మికురాలు శాంతమ్మ తీవ్రంగా గాయపడ్డారు. స్టేషన్ సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.కాగా, పేలుడు కారణంగా రికార్డు గదిలో ఉన్న కొన్ని కీలక డాక్యుమెంట్లు దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది. అయితే ఖాళీ సీసాలో గ్యాస్ పేరుకుపోవడంతోనే పేలుడు సంభవించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్యసభకు వెళ్లిన ప్రతిసారి ఒకే ఒక్క 500 నోటు పట్టుకెళ్తా: అభిషేక్ సింఘ్వీ



**న్యూఢిల్లీ:** రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద .. గురువారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భారీగా నదును గుర్తించారు. ఈ అంశంపై ఇవాళ సభలో దుమారం రేగింది. అయితే ఆ ఘటన పట్ల తెలంగాణ నుంచి ఎంపీగా ఎన్నికైన సింఘ్వీ ఓ వీడియో ద్వారా ప్రకటన చేశారు. రాజ్యసభకు వెళ్తున్న సమయంలో.. ఒకే ఒక్క రూ.500 నోటు పట్టుకెళ్లుతానని సింఘ్వీ తెలిపారు. తన సీటు వద్ద నోట్ల కట్టలు ఉన్న విషయాన్ని మొదటిసారి విన్నట్లు చెప్పారు.గురువారం రోజున మధ్యాహ్నం 12.57 నిమిషాలకు సభలోకి వెళ్లానని, ఆ తర్వాత సరిగ్గా ఒంటి గంటకు సభ నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత క్యాంటీన్‌లో అయోధ్య రామిరెడ్డితో కలిసి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు కూర్చున్నట్లు చెప్పారు. సభలో 3 నిమిషాలు, క్యాంటిన్‌లో 30 నిమిషాలు మాత్రమే ఉన్నానని, దీనిపై కూడా రాజకీయం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యసభలో 222 సీటు నెంబర్‌ను అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించారు. అయితే ఆ సీటు వద్ద నగదు లభించిన అంశంపై

## రాజ్యసభలో నగదు కలకలం.. తెలంగాణ ఎంపీ సీటు వద్ద నోట్ల కట్ట



**హైదరాబాద్ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సబ భారీగా నగదు పట్టుబడింది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడించారు.సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.500 నోట్లతో ఉన్న నగదు కట్టను గుర్తించినట్లు చెప్పారు. సీటు నంబర్ 222 నుంచి భద్రతా అధికారులు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ సీటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీ అభిషేక్ మను సింఘ్వీనికి కేటాయించిందిగా గుర్తించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు ధన్‌ఖర్ వెల్లడించారు. మరోవైపు తాజా ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అం శంలో సింఘ్వీ పేరును ప్రస్తావించడంపై మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో మెరుగుపడిన గాలి నాణ్యత.. ఆంక్షల సడలింపు

**హైదరాబాద్ :** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత మెరుగుపడింది. ఇటీవలే రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 500 మార్క్‌ను దాటింది. దీంతో కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు కాస్త సత్ఫలితాలనిచ్చాయి. ప్రస్తుతం రాజధానిలో గాలి నాణ్యత చాలా వరకూ మెరుగుపడింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో గాలి నాణ్యత మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ఏక్యూఐ లెవల్స్ 183గా నమోదైంది.కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. చాందినీ చౌక్, ఐటీవో ప్రాంతాల్లో ఏక్యూఐ 183గా రికార్డైంది. ఓఖ్లా ఫేజ్-2లో 168, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 159, పట్పర్గంజ్‌లో 195, ఆయా నగర్‌లో 115, లోధి రోడ్డులో 124, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ -3 వద్ద 137గా ఏక్యూఐ నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 246, వాజీ పూర్‌లో 208, ఆర్కేపురంలో 204, రోహిణిలో 217, పంజాబీ భాగ్‌లో 212, ముండ్కాలో 244తో పూర్ కేటగిరీలో ఏక్యూఐ నమోదైంది.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.ప్రస్తుతం ఢిల్లీఎన్‌సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం మెరుగుపడటంతో ఆంక్షలు సడలించారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్య లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేటప్టింది. కాలుష్యం మెరుగుపడటంతో జీఆర్‌ఏపీ-4 ఆంక్షల సడలింపునకు అనుమతి ఇచ్చింది.

## భావితరాలకు ఆదర్శం.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్!

### -ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు



**తిరుపతి,డిసెంబరు 6(న్యూస్ 9 ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శనీయమని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమ సమాజ స్థాపనకు ఎనలేని కృషి చేశారన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు ఆయన కృషి అభినందనీయమని వివరించారు.సంస్థ ఉద్యోగులు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ప్రాజెక్ట్ (ఎఫ్ఎసి) పి. అయూబ్ ఖాన్,డైరెక్టర్/ఫైనాన్స్(ఎఫ్ఎసి) వై. లక్ష్మీనరసయ్య,చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి,డి.ఎస్. వరకుమార్,కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని,కె. ఆదిశేషయ్య,పి.హెచ్. జానకిరామ్,జనరల్ మేనేజర్లు మురళి, సురేంద్ర రావు,శ్రీకాంత్, వెంకటరాజు,ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ నాయకులు జయరామయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్‌బండ్‌పై బీఆర్ఎస్ ధర్నా.. ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హౌస్ అరెస్ట్

**హైదరాబాద్:** ఎమ్మెల్యేలు, పార్టీ నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా ట్యాంక్‌బండ్‌పై ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణుల అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి నుంచే నాయకులను హౌస్ అరెస్టులు చేయడంతోపాటు అదుపులోకి తీసుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వివేకానంద ఇంటివద్ద పోలీసులు భారీగా మోహరించారు. అసలేం జరిగిందంటే..బీఆర్ఎస్ ముఖ్యనేతలతో పాటు తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని, ఈ విషయంపై దర్యాప్తు చేయాలని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కోసం వెళ్లిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపైనే కేసు పెట్టిన పోలీసులు, గురువారం ఆయనను అరెస్ట్ చేసి బంజారాహిల్స్ పీఎస్‌కు తరలించారు. ఇదేమిటని ప్రశ్నించి అడ్డుకున్నందుకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డితో పాటు పలువురిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి గచ్చిబౌలి స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. కౌశిక్‌రెడ్డిని నోటీసులిచ్చి బయటకు పంపకుండా రిమాండ్ చేయాలనే ఉద్దేశంతో రాత్రి వరకు ఆయనను ఠాణాలోనే ఉంచారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలను నిరసిస్తూ సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ల



పరిధిలో ఆందోళన చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు పలుచోట్ల లాఠీ ఝులిపించారు.గురువారం తెల్లవారుజామునే కొండాపూర్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసముంటున్న కొల్లా లగ్జరియా విల్లాస్ వద్ద బంజారాహిల్స్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు భారీగా మోహరించారు. వీరికి తోడుగా గచ్చిబౌలి పోలీసులు కూడా భారీగా అక్కడికి చేరుకున్నారు. కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేసేందుకు వచ్చారని తెలిసి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి అక్కడికి చేరుకొని ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదంటూ ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో మరింతమంది బీఆర్ఎస్ శ్రేణులు కౌశిక్‌రెడ్డి ఇంటి వద్దకు చేరుకోకుండా విల్లాస్ ప్రధాన గేట్‌ను పోలీసులు మూసేయించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గేటు దూకి కౌశిక్‌రెడ్డి ఇంటి వద్దకు చేరుకొని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహించారు.కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయకుండా అడ్డుకుంటున్నారని సైబరాబాద్ పోలీసులు ముందస్తుగా హరీశ్‌రావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తదితరులను అరెస్ట్ చేసి గచ్చిబౌలి పీఎస్‌కు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి తదితరులను అరెస్ట్ చేసి రాయదుర్గం పీఎస్‌కు తరలించారు. 'నాకు వారెంట్ చూపించాలి, నాపై ఏమేం కేసులు నమోదయ్యాయి? వాటిల్లో ఉన్న సెక్షన్లు ఏంటి? నా అరెస్టుకు స్పీకర్ అనుమతి ఇచ్చారా?' అని కౌశిక్‌రెడ్డి పోలీసులను నిలదీశారు. పోలీసులు ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో ఆయన బెడ్రూమ్‌లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. అయినా లెక్కచేయని పోలీసులు తలపులు బద్దలు కొట్టే ప్రయత్నం చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బలంతంగా వాహనం ఎక్కించి నేరుగా బంజారాహిల్స్ పీఎస్‌కు తరలించారు. మీడియాతో మాట్లాడనీయకుండా ఆంక్షలు పెట్టారు. అరెస్ట్ సందర్భంగా కౌశిక్‌రెడ్డి ఇంటి పరిసరాల్లో వందలాదిమంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోడ్డుపై పులి గాండ్రింపు బెదిరిపోయిన వాహనదారులు ఆందోళనలో ప్రజలు



**హైదరాబాద్ :** పులుల సంచారంతో ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా.. ఓ చిరుత పులి బైపాస్ రోడ్డుపై కూర్చొని గాండ్రించింది. దీంతో వాహనదారులు ఆందోళన చెందారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పులుల సంచారం పెరిగిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.మహిళ మృతి..నవంబర్ 29న ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతి చెందింది. కాగజ్‌నగర్ మండలం గన్నారం సమీపంలో ఈ ఘటన జరిగింది. మృతురాలు మోర్లె లక్ష్మిగా గుర్తించారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్, వాంకిడి మండలాల్లోనూ పులి పశువులపై దాడి చేసింది. ఈ సంఘటనను మర్చిపోకముందే కాగజ్ నగర్ మండలంలో పులి దాడిలో మహిళ మృతి చెందింది. దీంతో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పులుల దాడుల నుండి కాపాడాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.అటు బోథ్ మండలం బాబెర తాండలో చిరుతపులి సంచారం హడలెత్తిస్తోంది. ఇటీవల అర్ధరాత్రి మేకల మందపై చిరుతపులి దాడి చేసింది. ఈ దాడిలో నాలుగు మేకల మృతి చెందాయి. మేకల అరుపులకు గ్రామస్థులు మేల్కొన్నారు. గ్రామస్తుల అలికిడితో చిరు తపులి పారిపోయింది. చిరుతపులి సంచారంతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు.పులుల సంచారం కొనసా గుతున్న నేపథ్యంలో పశువుల కాపారులు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు ఉదయం 9 గంటల వెళ్లి 4 గంటల లోపు పనులు ముగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కర్రకు గజ్జెలు కట్టి శబ్దం, అరుపులు చేస్తూ వెళ్లాలని ఫారెస్ట్ అధికారులు సూచిస్తున్నారు. అటవీ ప్రాంతానికి అర కిలోమీటరుకు మించి వెళ్లరాదని, పంటల రక్షణకు కంచెలు ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పులి సరిహద్దు దాటే వరకు పశువులను మేత కోసం అడవిలోకి తీసుకెళ్లద్దని సూచించారు.పులులకు హాని కలిగించొద్దు..పులుల సంచారం నేపథ్యంలో.. ఫారెస్ట్ అధికారులు అలర్ట్ అయ్యారు. పులులకు ఎలాంటి హాని కలిగించొద్దని సూచించారు. కరెంట్ షాక్, ఇతర ఆయుధాలతో పులులకు హాని కలిగిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఏదైనా సమస్య ఉంటే అటవీ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని స్పష్టం చేస్తున్నారు.

## మెరిట్ అభ్యర్థులకు మేలు చేసేలా టీజీపీఎస్సీ రిక్రూట్‌మెంట్, ఏప్రిల్ కల్లా గ్రూప్ 1, 2, 3 నియామకాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఉద్యోగా నియామకాలపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగార్థులకు మేలు చేసేలా రిక్రూట్‌మెంట్ చేపట్టనుంది. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే ఉద్దేశంతో ఏళ్ల తరబడి శిక్షణ పొందుతున్న వారికి మేలు చేసేలా ఉద్యోగ నియామక ప్రక్రియను కొనసాగించనుంది. ఇందులో భాగంగా మొదట గ్రూప్-1, 2 ఉద్యోగాలను భర్తీ చేసిన తర్వాతే.. గ్రూప్-3 ఫలితాలు వెల్లడించాలని నిర్ణయించారు.తెలంగాణలో ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగాలను భర్తీ చేయాలని కమిషన్ నిర్ణ?యించింది. దిగువ స్థాయి ఉద్యోగాలను ముందు భర్తీ చేస్తే ఉద్యోగాలు పొందిన వారిలో తర్వాత మెరుగైన ఉద్యోగాలకు అర్హత పొందితే కింది పోస్టులను వదులుకుంటున్నారు. దీనివల్ల అయా పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండిపోతున్నాయి. ఇలా రకరకాల కారణాలతో కింద స్థాయి ఉద్యోగాల్లో ఎక్కువ ఖాళీలు ఉంటున్నా వాటిని భర్తీ చేయడానికి చాలా సమయం పడుతోంది. ఈ పరిస్థితిని నివారించడానికి కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్స్ పరీక్షల ఫలితాల విడుదల చేయడంతో గ్రూప్ వన్ స్థాయి నుంచి గ్రూప్ 3 వరకు ప్రాధాన్య క్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. తెలంగాణ గ్రూప్-1




పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకు జరిగాయి. ఫలితాలు వెలువడాల్సి ఉంది. గతంలో గ్రూప్ 1ప్రిలిమ్స్ పరీక్షలు జరిగినా పేపర్ లీక్ కావడంతో ఆ పరీక్షలు రద్దు అయ్యాయి. వాటిని ఈ ఏడాది తిరిగి నిర్వహించారు.మరోవైపు గ్రూప్-3 పరీక్షలు నవంబరు 17, 18 తేదీల్లో పూర్తి అయ్యాయి. గ్రూప్-2 పరీక్షలు జరగాల్సి ఉంది. డిసెంబర్ల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగాల భర్తీ విషయంలో మెరిట్ అభ్యర్థులకు న్యాయం జరిగేలా, కింది స్థాయి పోస్టుల్లో ఖాళీలు ఏర్పడకుండా కమిషన్ చర్యలు చేపడుతోంది.ఇందులో భాగంగా మొదట గ్రూప్-1 ఫలి తాలను విడుదల చేస్తారు. గ్రూప్ 1 ఇంటర్వ్యూలు పూర్తయ్యాక . గ్రూప్-2 ఫలితాలు విడుదల చేసి పోస్టుల భర్తీ చేపడతారు. ఈ రెండు పూర్తయ్యాక గ్రూప్-3 ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయించింది.ఫిబ్రవరిలో గ్రూప్-1 ఫలితాలుగ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనాన్ని కమిషన్ వేగవంతం చేసింది. ఫిబ్రవరిలోగా ప్రధాన పరీక్షల ఫలితాలు వెలువరించేందుకు ప్రయత్నిస్తోంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత మార్చి నాటికి గ్రూప్-1 నియామక ప్రక్రియ ముగించాలని భావిస్తోంది. ఆ తర్వాత గ్రూప్-2 ఫలితాలు విడుదల చేసి పోస్టులను భర్తీ చేస్తారు. ఆ తర్వాత గ్రూప్-3 ఫలితాలు రానున్నాయి.తెలంగాణలో గ్రూప్-3 క్యాడర్‌లో 1388 పోస్టుల భర్తీ కోసం నవంబరు 17, 18 తేదీల్లో టీజీపీఎస్సీ పరీక్షలు నిర్వహించింది. 2025 ఏప్రిల్ కల్లా అన్ని విభాగాల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలని కమిషన్ భావిస్తోంది.తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌లో ఉద్యోగ నియామకాలు వేగం పుంజుకోవడంతో దళారులు ఉద్యోగాలు వచ్చేలా సహాయం చేస్తామని ప్రలోభపెడితే వెంటనే ఫిర్యాదు చేయాలని టీజీపీఎస్సీ సూచించింది. తప్పుడు హామీలు ఇచ్చేవారిపై అప్రవత్తంగా ఉండాలని, అక్రమాలకు పాల్పడే వారిపై విజిలెన్స్ శాఖకు 99667 00338 నంబరులో సూచించారు.

## వరుస హత్యలు.. దోపిడీలుదొంగతనాలు.. వణికిపోతున్న ఓరుగల్లు!



**హైదరాబాద్ :** వరంగల్ నగర రూపురేఖలు మారిపోతున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం కావడంతో.. ప్రభుత్వం వరంగల్‌పై ఫోకస్ పెట్టింది. భారీగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తోంది. ఈ నేపథ్యంలో.. వరుసగా జరుగుతున్న నేరాలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయి. గతంలో జరిగినా.. వాటిని పోలీసులు ఛేదించారు. కానీ.. ఇటీవల జరుగుతున్న నేరాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. ఎవరు ఎందుకు హ త్య చేస్తున్నారో.. ఎవరిని చేస్తున్నారో తెలియని పరిస్థితి నెల కొంది. కొన్నిసార్లు అసలు హతుడు ఎవరు.. నిందితుడు ఎవర నేది కనుక్కోవడం సవాల్‌గా మారింది.ఇటీవల జరిగిన హత్య లు..ఈనెల 3న హనుమకొండ శ్రీనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రాజమోహన్‌ను.. అత్యంత దారుణంగా చంపేశారు. తన కారులోనే తాళ్లతో కట్టేసి కత్తులతో పొడిచి హత్య చేశారు.ఈనెల 3న కాజీపేటకు మాలకొండయ్య అనే 70 ఏళ్ల వృద్ధుడిపై కత్తితో దాడి జరిగింది. దుండగులు మాల కొండయ్య కొడుకుపైనా పెట్రోల్ ప్యాకెట్లను విసిరారు. ఇది పక్కగా ప్లాన్ ప్రకారం జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇటీవల పరకాల మండలంలోని కొకొండ గ్రామానికి చెందిన మేకల యుగంధర్?(35)ను అత్యంత దారుణంగా గొడ్డళ్లతో నరికి చంపారు.చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలోని బానోతు శ్రీనివాస్ (40) బానోతు సుగుణ(35) దంపతులను ఓ యువకుడు దారుణందా నరికి చంపాడు.


# నట్స్, సీడ్స్‌లోనే కాదు.. విటమిన్ ఇ ఈ పండ్లు, కూరగాయల్లోనూ ఉంటుంది..!

**హైదరాబాద్ :** మన శరీరానికి కావల్సిన అనేక రకాల విటమిన్లలో విటమిన్ ఇ కూడా ఒకటి. ఇది ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. కణాలను రక్షిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మన చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. అయితే విటమిన్ ఇ అనగానే మనకు పలు రకాల నట్స్, విత్తనాలు గుర్తుకు వస్తాయి. కానీ వాస్తవానికి విటమిన్ ఇ పలు రకాల పండ్లు, ఇతర కూరగాయల్లోనూ ఉంటుంది. అందువల్ల ధర పెట్టి మరీ నట్స్, సీడ్స్‌ను తింటేనే విటమిన్ ఇ లభిస్తుందని అనుకుంటే పొరపాటే. పలు రకాల పండ్లు, కూరగాయలను తినడం వల్ల కూడా మనం విటమిన్ ఇ ని పొందవచ్చు. దీంతో ధర కూడా తక్కువ అవుతుంది. ఇక విటమిన్ ఇ లభించే ఆ ఆహారాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.పాలకూర..పాలకూరలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. అయితే దీంతోపాటు విటమిన్ ఇ కూడా ఇందులో ఎక్కువగానే ఉంటుంది. ఉడికించిన ఒక కప్పు పాలకూరను తింటే మనకు సుమారుగా 4 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. ఇది మనకు రోజుకు కావల్సిన విటమిన్ ఇ లో 25 శాతం. కనుక పాలకూరను తింటుంటే విటమిన్ ఇ ని పొందవచ్చు. ఒక మీడియం సైజ్ అవకాడోను తినడం వల్ల 4.2 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. అవకాడోను మీరు రోజూ తినే ఆహారంలో చేర్చుకుని



తినవచ్చు. లేదా పలు ఇతర ఆహారాలపై ఈ ముక్కలను చల్లి కూడా తినవచ్చు. అవకాడోను తినడం వల్ల మనకు అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు సైతం లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి క్యాన్సర్ రాకుండా చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.ఎరుపు క్యాప్సి కమ్..ఎరుపు రంగు క్యాప్సికమ్‌ను మీరు చూసే ఉంటారు. అయితే ఈ క్యాప్సికం విటమిన్ ఇ కి పెట్టింది పేరు. ఒక కప్పు ఎరుపు రంగు క్యాప్సికమ్‌ను తినడం వల్ల సుమారుగా 1.9 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. అలాగే విటమిన్ సి కూడా ఈ వీటిలో ఉంటుంది. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచు తాయి. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తాయి. క్యాప్సి కమ్‌ను మీరు రోజూ కూర లేదా సలాడ్ రూపంలో తీసు కోవచ్చు. కివి పండ్లలో కేవలం విటమిన్ సి ఉంటుందని అన ుకుంటారు. కానీ ఈ పండ్లలో విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఒక కివి పండును తినడం వల్ల సుమారుగా 1.1 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. కివి పండ్లను స్నాక్స్ రూపంలో తినవచ్చు. లేదా పెరుగులో కలిపి తినవచ్చు. మరీ పుల్లగా ఉన్నాయని అనుకుంటే కాస్త చక్కెర లేదా తేనె చల్లి తినవచ్చు. కివి పండ్లను తినడం వల్ల కేవలం విటమిన్ ఇ మాత్రమే కాకుండా పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.టమాటాలు..బ్రోకలిలోనూ విటమిన్ ఇ సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు ఉడకబెట్టిన బ్రోకలిని తింటే సుమారుగా 2.3 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. బ్రోకలిని కాస్త పెనంపై వేయించి తినవచ్చు. లేదా నేరుగా కూడా తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. పైగా అనేక పోషకాలను అందిస్తుంది. టమాటాల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ ఇ కూడా ఎక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా టమాటాలను ఎండలో ఎండబెట్టి అనంతరం తినాలి. ఇలాంటి టమాటాల్లో విటమిన్ ఇ శాతం పెరుగు తుంది. టమాటాలను ఇలా ఎండబెట్టి ఒక కప్పు మోతాదులో తింటే సుమారుగా 2.8 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ లభిస్తుంది. టమాటాలను రోజూ ఇలా ఏ రకంగా అయినా తీసుకోవచ్చు. దీంతో పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

# ఈనెల 9న తెలంగాణ బంద్.. పిలుపునిచ్చిన జగన్..



**హైదరాబాద్ :** ములుగు జిల్లా చెల్పాక అడవుల్లోని పోకలమ్మ వాగు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ ఎన్‌కౌంటర్ జరగడానికి కారణం ఓ వ్యక్తి అని.. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ వ్యాఖ్యానించారు. తాజాగా.. జగన్ పేరుతో ఓ లేఖ విడుదలైంది.'నవంబర్ 30న చెల్పాక పంచాయతీలోని ఓ వలస ఆదివాసీ గ్రామానికి చెందిన నమ్మిన ఓ వ్యక్తికి.. భోజనాలు ఏర్పాటు చేయమని దళం చెప్పింది. ఆ వ్యక్తి ముందుగానే పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా మారి ఆహారంలో విషమిచ్చాడు. దళం సభ్యులు స్పృహ కోల్పోయేలా చేశారు. ఆ మరుసటి రోజు తెల్లవారుజామున 4 గంటల సమయంలో గ్రేహౌండ్స్ పోలీసులు.. ఏడుగురు సాయుధులను అధీనంలోకి తీసుకున్నారు. అతి దగ్గరి నుంచి అతి కిరాతకంగా కాల్చి చంపారు' అని జగన్ తన లేఖలో ఆరోపించారు.'శత్రువు మోసపూరిత కుట్రకు ఏడుగురు సభ్యులు అమరులయ్యారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. చెల్పాక సమీపంలో జరిగిన పాశవిక హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం' అని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ లేఖ విడుదల చేశారు.హైకోర్టు కీలక నిర్ణయం..ఇదే ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలన్న పిటిషనర్ అభ్యర్థనకు.. తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. పోస్టుమార్టం నివేదిక అందకుండా ఈ దశలో న్యాయ విచారణకు అనుమతించలేమని స్పష్టం చేసింది. మల్లయ్య మృతదేహాన్ని అప్పగించాలని పోలీసులను ఆదేశించింది. మిగతా ఆరుగురి మృతదేహాలను అప్పగించామని, మల్లయ్య మృతదేహం ఒక్కటే ఉందని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు వివరించగా.. కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది.పిటిషన్ ఎందుకు వేశారు.. పోకలమ్మ వాగు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మొత్తం ఏడుగులు మావోయిస్టులు మృతిచెందారు. అయితే.. మల్లయ్య మృతిపై ఆయన భార్య కె.ఐలమ్మ అలియాస్ మీనా అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్ బూటకమని కోర్టు మెట్లెక్కారు. మల్లయ్య మృతదేహంపై బుల్లెట్ గాయం ఒక్కటే ఉందని.. కానీ ఒంటిపై మరో 11 గాయాలున్నాయని కోర్టుకు వివరించారు. దంతాలు రాలిపోయాయని వివరించారు. దీనిపై విచారణకు ఆదేశించాలని కోరారు.

# రోజుకు ఒక జామకాయను తింటే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!

**హైదరాబాద్ :** జామకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. అయితే జామకాయలు ఇప్పుడు మనకు ఏడాది పొడవునా లభిస్తున్నాయి. కానీ సీజనల్‌గా లభించే లోకల్ జామ కాయలను తింటేనే మనకు ఎక్కువ ఫలితం ఉంటుంది. జామకాయలు లేదా పండ్లలో క్యాలరీలు తక్కువగా, పోషకాలు అధికంగా ఉంటాయి. జామకాయల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. జామకాయను కనీసం రోజుకు ఒకటి అయినా తినాలి. ముఖ్యంగా ఈ సీజన్‌లో జామకాయలను తినడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. జామకాయలను కచ్చితంగా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో చెప్పలేనన్ని లాభాలను పొందవచ్చు .విట మిన్ సి..జామకాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ జామకాయను తింటే మనకు సుమారుగా 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కామన్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణను అందిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం అందిస్తుంది. జామకాయలలో యాంటీ ఆక్సిడె ంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని కూడా



దూరం చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుక జామకాయను రోజుకు ఒకటి కచ్చితంగా తినాలి.డయాబెటిస్..డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు చేసే మేలు అంతా ఇంతా కదు. ఈ కాయలు తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. పైగా ఫైబర్ సమృద్ధిగా ఉంటు ంది. కనుక ఈ కాయలను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గు తా యి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు జామకాయలను తమ ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొం దవచ్చు. జామకాయల్లో కాపర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల మన శరీరం హార్మోన్లను సరిగ్గా ఉత్పత్తి చేసేలా చేస్తుంది. దీంతో థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడుతుంది. థైరాయిడ్ ఉన్నవారు జామకాయలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. థైరాయిడ్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో వచ్చే సమస్యలు కూడా తగ్గుతాయి.జీర్ణక్రియకు..జీర్ణక్రియను మెరుగు పరచడంలో జామకాయలు ఎంతో ఉపయోగప డతాయి. ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది విరేచ నం సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అలాగే జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను సేవించడం వల్ల విరేచనాల నుంచి బయట పడవచ్చు. జామకాయల్లో మెగ్నిషియం కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అలాగే మానసిక ప్రశాంతత లభిస్తుంది.జామకాయల్లో విటమిన్ బి6 సమృద్ధిగా ఉంటుంది. దీన్నే పైరిడాక్సిన్ అంటారు. అలాగే విటమిన్ బి3 కూడా ఉంటుంది. దీన్నే నియాసిన్ అని కూడా అంటారు. ఈ రెండు రకాల విటమిన్లు మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మైండ్ షార్ప్‌గా పనిచేస్తుంది. ఇలా జామకాయలను తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. కనుక దీన్ని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

# ఏపీ, తెలంగాణ నుంచి శబరిమలకు 28 ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ :** అయ్యప్ప భక్తుల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లపై మరో ప్రకటన చేసింది. వేర్వేరు స్టేషన్ల నుంచి శమరిమల 28 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఇందులో కొన్ని మౌలాలి నుంచి, మరికొన్ని కాచిగూడ, నర్సాపూర్ నుంచి ఉన్నాయి. ఈ ప్రత్యేక రైళ్లకు సంబంధించిన బుకింగ్స్ ఇవాళ్టి నుంచే అందుబాటులోకి రానున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది.మౌలాలి నుంచి స్పెషల్ ట్రైన్స్ మౌలాలి రైల్వే స్టేషన్ నుంచి - కొల్లాంకు డిసెంబరు 11,18,25 తేదీల్లో ప్రత్యేక రైలు (ట్రైన్ నెంబర్ 07193) బయల్దేరుతుంది. ఇక కొల్లంనుంచి మౌలాలికి(ట్రైన్ నెంబర్ 07194) కూడా ప్రత్యేక రైలు ఉంటుంది. ఇది డిసెంబర్ 13,20,27 తేదీల్లో రాకపోకలు సాగిస్తుంది.అంతేకాకుండా మాలౌలి నుంచి కొల్లాంకు (07149) డిసెంబర్ 14,21,28 తేదీల్లో ట్రైన్ ఉంటుంది. ఇక కొల్లం నుంచి మౌలాలికి (07150) కూడా ట్రైన్ బయల్దేరుతుంది. ఇది డిసెంబర్ 16,23,30 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఆయా తేదీల్లో ఈ ట్రైన్ కొల్లాం నుంచి మధ్యాహ్నం 02,.30 గంటలకు బయల్దేరి... మరునాడు ఉదయం 09. 50 గంటలకు మౌలాలి చేరుకుంటుంది.ఇక కాచిగూడ నుంచి కొట్టాయంకు ప్రత్యేక



రైలను ప్రకటించింది దక్షిణ మధ్య రైల్వే. ఈ ట్రైన్ జనవరి 2,9,16,23 తేదీల్లో రాకపోకలు సాగిస్తుంది. ఇక కొట్టాయం నుంచి కాచిగూడకు కూడా ట్రైన్ ఉంటుంది. ఇది జనవరి 3,10,17,24 తేదీల్లో అందుబాటులో ఉంటుంది.మరోవైపు ఏపీలోని కాకినాడ టౌన్ నుంచి కొల్లాంకు స్పెషల్ ట్రైన్ ను ప్రకటించారు. ఈ ట్రైన్ జనవరి 6, 13 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. కొల్లాం నుంచి కాకినాడ టౌన్ కు జనవరి 8,15 తేదీల్లో మరో ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇక నర్సాపూర్ నుంచి కొల్లంకు కూడా స్పెషల్ ట్రైన్స్ నడవనున్నాయి. జనవరి 20, 27 తేదీల్లో రాకపోకలు సాగిస్తాయి. అంతేకాకుండా కొల్లాం నుంచి నర్సాపూర్ కు జనవరి 22, 29 తేదీల్లో ట్రైన్ ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది.పండగ ప్రత్యేక రైళ్లు:మరోవైపు క్రిస్మస్ పండగ వచ్చేస్తోంది.. అంతేకాకుండా వచ్చే నెలలో సంక్రాంతి పండగ రాబోతుంది. ఇంకేముంది చాలా మంది సొంత ఊర్లలోకి వెళ్లేందుకు సిద్ధమవుతుంటారు. అయితే ఇప్పుడిప్పుడే ప్రయాణికుల రద్దీ క్రమంగా పెరుగుతుండటంతో దక్షిణ మధ్య రైల్వే చర్యలు చేపట్టింది. రద్దీని తగ్గించటంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది.ఇందులో భాగంగా సికింద్రాబాద్ నుంచి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. విశాఖపట్నం, బ్రహ్మపురకు ఈ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. డిసెంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు ఈ ట్రైన్స్ రాకపోకలు సాగించనున్నాయి. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం( ట్రైన్ 07097) డిసెంబర్ 8, 15, 22, 29 తేదీల్లో ట్రైన్ బయల్దేరుతుంది. సాయంత్రం 4.35 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు విశాఖపట్నంకు చేరుకుంటుంది.

## శంభు సరిహద్దులకు తరలివచ్చిన అన్నదాతలు




**హైదరాబాద్ :** పంటలకు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు, వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా రైతులు గత కొంత కాలంగా నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై రైతులు మరోసారి పోరాటానికి సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఇవాళ 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇవాళ మధ్యాహ్నం 1 గంటకు శంభు, ఖనౌరి సరిహద్దుల నుంచి రైతులు తమ మార్చ్‌ను ప్రారంభించనున్నారు. దీంతో ఇప్పటికే వేలాది మంది అన్నదాతలు సరిహద్దులకు చేరుకున్నారు.మరోవైపు రైతుల పాదయాత్ర నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. సరిహద్దుల్లో భారీగా మోహరించారు. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేశారు. హర్యానా, పంజాబ్‌లు శంభు సరిహద్దుకు రెండు వైపులా భద్రతను మరింత పటిష్ఠం చేశాయి. ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించే 163 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. కేంద్ర పారా మిలటరీ బలగాలను ఇప్పటికే మోహరించారు. గురువారం హర్యానా పోలీసులు పంజాబ్ వైపు సరిహద్దులో అదనంగా మూడంచెలబారికేడ్లను ఏర్పాటు చేశారు.

## అప్రకటిత ఎమర్జెన్సీ.. హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత హౌస్ అరెస్ట్



**హైదరాబాద్:** రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నది. ఓ వైపు ప్రజా పాలన ఉత్సవాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ సర్కార్.. ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నది. ఎమ్మెల్యేలు, నేతల అక్రమల అరెస్టులకు నిరసనగా ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు కవిత, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, కేపీ వివేకానంద, డాక్టర్ సంజయ్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను హౌస్ అరెస్టు చేశారు.కోకాపేటలోని హరీశ్‌రావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఆయన బయటకి వెళ్లనీయకుండా గృహ నిర్బంధం చేశారు. దీంతో పోలీసులతో హరీశ్‌రావు వాగ్వాదానికి దిగారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించేందుకు వెళ్లకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఇక శుక్రవారం ఉదయం నుంచే ఎమ్మెల్సీ కవిత ఇంటికి పోలీసులు చేరుకున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు రాకుండా చూస్తున్నారు. ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు.. వారి నివాసాల వద్ద భారీగా మోహరించారు.

## కాలిఫోర్నియాలో భారీ భూకంపం.. 7.0 తీవ్రత



**కాలిఫోర్నియా:** అమెరికాలోని ఉత్తర కాలిఫోర్నియాలో భారీ భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 7.0గా నమోద యింది. గురువారం ఉదయం 10.44 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) ఫెర్న్‌డేల్‌కు నైరుతి దిశగా 100 కిలోమీటర్ల దూరంలో కేప్ మెండోసినో తీరంలో భూమి కంపించింది. పెట్రోలియా, స్కాటియా, కాబ్ తదితర ప్రాంతాల్లోనూ భూకంపం సంభవించినట్టు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఉత్తర కాలిఫోర్నియా తీరానికి సమీపంలో భూకంప కేంద్రం 6 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు వెల్లడించింది. అమెరికా పశ్చిమ తీరంలో సునామీ హెచ్చరికలు జారీ చేశారారు. భూకంప కేంద్రం నుంచి 300 కిలోమీటర్ల తీరం పొడవునా సునామీ వచ్చే అవకాశం ఉందని హొనొలులులోని సునామీ హెచ్చరికల కేంద్రం హెచ్చరించింది. అయితే కాసేపటికి హెచ్చరికలను ఉపసంహరించుకున్నది.కాగా, భూ ప్రకంపనలు శాన్‌ఫ్రాన్సిస్కో వరకు వ్యాపించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించినట్లు ప్రజలు తెలిపారు. శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియా రాపిడ్ ట్రాన్సిట్ ముందుజాగ్రత్తగా నీటి అడుగున సొరంగం నుంచి ట్రాఫిక్‌ను నిలిపివేసింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

## ఊపిరి ఉన్నంత వరకు ప్రశ్నిస్తూనే ఉంటా.. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదు: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్:** ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాని చెప్పారు. ఊపిరి ఉన్నంత వరకు హుజూరాబాద్ ప్రజల కోసం ప్రశ్నిస్తానన్నారు. ప్రజల ఇచ్చిన ఆరు గ్యారంటీల కోసం ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి జడ్జి బెయిల్ మంజూరు చేసిన అనంతరం అయన మీడియాతో మాట్లాడారు.గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కౌశిక్‌రెడ్డిని కొండాపూర్‌లోని తన నివాసంలో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నోటీసులు ఇచ్చి వదిలిపెట్టేందుకు అవకాశాలున్నా రాత్రి పొద్దుపోయే దాకా పీఎస్‌లోనే నిర్బంధించారు. రాత్రి 10.30 గంటలు దాటిన తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి అర్ధరాత్రి కొత్తపేటలోని న్యాయమూర్తి ఇంట్లో హాజరుపరిచారు. వాదనలు విన్న జడ్జి.. రిమాండ్‌ను తిరస్కరించారు. రూ.5 వేలు జరిమాన, ఇద్దరి పూచీకత్తుతో కౌశిక్‌కు బెయిల్ మంజూరు చేశారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. కంపార్టుమెంట్లు ఫుల్



**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ క్యూలైన్ వరకు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న శ్రీవారికి 21,560 మంది తలనీలాలు సమర్పించారు.భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.97 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. కాగా తిరుపతిలోని తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి అమ్మవారు మహారాణీ అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో జె.శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌పై వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఆసక్తికర ట్వీట్



**అమరావతి :** నిత్యం ట్విటర్‌లో చురుకుగా ఉండి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు దేశ, ప్రపంచ రాజకీయాలపై ట్వీట్ చేస్తున్న వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి తాజాగా మరో ట్వీట్ చేసి ఆసక్తి రేపాడు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనను పరోక్షంగా విమర్శిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పై పొగడ్తల వర్షం కురిపించాడు.ఆంధ్రప్రదేశ్‌ను 'యంగ్ స్టేట్' గా పోలుస్తూ రాష్ట్రాన్ని 75 ఏళ్ల వయస్సుగల చంద్రబాబు నాయకత్వం ఇక అనవసరమంటూ వ్యాఖ్యనించారు. పవన్‌కల్యాణ్‌కు జాతీయ స్థాయిలో ఉన్న పాపులారిటీ ,అతని వయసు దృష్ట్యా ఏపీకి నాయకత్వం వహించే సామర్థ్యం ఉందని తాను నమ్ముతున్నానని పేర్కొన్నారు.

## మహారాష్ట్ర ప్రొటెం స్పీకర్‌గా బీజేపీ నేత కాళిదాస్ కొలాంబ్‌కర్



**హైదరాబాద్ :** బీజేపీ సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్‌కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కొలాంబ్‌కర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మహారాష్ట్ర రాజ్‌భ వన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగిం ది.మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్‌కర్ ప్రమా ణస్వీకారం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలాంబ్‌కర్ ప్రమా ణస్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వత స్పీకర్‌ను, డిప్యూటీ స్పీకర్‌ను ఎను్నకోనున్నారు. కాగా మహా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అజిత్‌పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్ షిండే శివసే నలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది.దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారాలు చేశారు. త్వరలో నూతన అసెంబ్లీ కొలు వుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌ను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు.

## విజయవంతంగా శాటిలైట్‌ను ప్రయోగించిన ఇరాన్



**టెహ్రాన్:** ఇరాన్ఇవాళ స్పేస్ ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. సామన్-1 స్పేస్ టగ్‌ను పరీక్షించినట్లు ఇరాన్ మిలిటరీ ఇవాళ తన ట్వీట్ ద్వారా ప్రకటించింది. సిమోర్గ్ స్పేస్ ప్రోగ్రామ్‌లో భాగంగా సామన్-1ను ప్రయోగించారు. దీనితో పాటు రెండు అదనపు పేలోడ్స్‌ను కూడా ప్రయోగించారు. ఇమామ్ ఖోమినేఇ స్పేస్ సెంటర్ నుంచి దీన్ని ప్రయోగించినట్లు ఇరాన్ మిలిటరీ వెల్లడించింది.ఈ ప్రయోగంతో ఇరాన్ సరికొత్త చరిత్ర సృష్టించింది. అంతరిక్షంలోకి స్పేస్ టగ్‌ను ప్రయోగించింది. స్వదేశీయంగా డిజైన్ చేసి, ఉత్పత్తి చేశారు. స్వంతగా తయారు చేసిన శాటిలైట్ లాంచ్ వెహికిల్ ద్వారా ఈ పరీక్ష చేపట్టారు. సామన్-1తో పాటు క్యూబ్‌సాట్, ఓ రీసర్చ్ పేలోడ్ కూడా ఉన్నది. భూ కక్ష్యలోకి ఆ పేలోడ్స్‌ను పంపించారు. టూ స్టేజ్ ఎస్ఎల్వీ.. సిమోర్గ్. దీంట్లో ద్రవ ఇంధనం ఉంటుంది. ఇరాన్ రక్షణ శాఖ దీన్ని డెవలప్ చేసింది. సుమారు 300 కిలోల బరువు ఉన్న పేలోడ్స్‌ను సామన్ మోసుకెళ్లింది.

## హైదరాబాద్ యువతితో వివాహేతర సంబంధం



**లండన్ :** హైదరాబాద్‌కు చెందిన యువతితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారన్న ఆరోప ణలపై బ్రిటన్‌లోని బకింగ్‌హామ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జేమ్స్ టూలీ సస్పెన్షన్‌కు గుర య్యారు. ఆ యువతి యూనివర్సిటీ ఫీజులను కూడా టూలీ చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. 65 సంవత్సరాల టూలీతో తనకు లైంగిక సంబంధం ఉన్నట్లు ఆ యువతి తన డైరీలో రాసుకోగా టూలీ భార్య ఆ యువతికి చెందిన డైరీల కాపీలను యూనివర్సిటీకి అందచేశారు. టూలీ సస్పెన్షన్‌ను అక్టోబర్‌లో యూనివర్సిటీ ప్రకటించగా ఇప్పుడు అది వెలుగు చూసింది. మొదటిసారి టూలీని కలిసినపుడు తనకు 18 ఏళ్లని,

తనకు 21 ఏళ్ల వయసున్నపుడు ఆయనతో లైంగిక సంబంధం ఏర్పడిందని ఆ యువతి తన డైరీలో రాసుకున్నారు. ఇది జరిగిన కాలంలో టూలీ 50వ దశకంలో ఉన్నారని డైలీ మెయిల్ పత్రిక తెలిపింది.తనపై వచ్చిన ఆరోపణలు నిరా ధారమైనవిగా తన న్యాయవాది ద్వారా ఇచ్చిన ప్రకటనలో టూలీ స్పష్టం చేశారు. కాగా, 2022 లో ఇద్దరు పిల్లల తల్లి అయిన నైజీరియాకు చెందిన సింథియా అనే మహిళతో టూలీకి వివాహమైంది.

## శ్రీకాకుళంలో కేంద్రమంత్రి అనుచరుడి అరాచకాలు.. కోచింగ్ సెంటర్‌లో విద్యార్థిని చితకబాదిన

**హైదరాబాద్ :** శ్రీకాకుళం జిల్లాలో కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అనుచరుడి మోసం బట్టబయలైంది. ఇండియన్ ఆర్మీ కాలింగ్ అనే సెంటర్ స్థాపించి భారత ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ భారీగా డబ్బులు కాజేసినట్లు వైసీపీ పార్టీ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా వెల్లడించింది. అలాగే తమ సెంటర్‌లో శిక్షణకు వచ్చిన అమ్మాయిల గదుల్లో సీక్రెట్ కెమెరాలతో వీడియోలు తీసి వేధింపులకు పాల్పడినట్లు తెలిపింది.వైసీపీ తన ట్విట్టర్‌లో తెలిపిన దాని ప్రకారం.. బసవ రమణ అనే వ్యక్తి ఇండియన్ ఆర్మీ కాలింగ్ అనే సంస్థను స్థాపించాడు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఒక్కొకరి దగ్గర



నుంచి రూ.5-10 లక్షల వరకూ వసూళ్లు చేశాడు. అలాగే శిక్షణ పేరుతో సెంటర్‌కి వచ్చిన అమ్మాయిల గదుల్లో సీక్రెట్ కెమెరాలు పెట్టి వీడియోలు రికార్డు చేశాడు. వాటిని అడ్డుపెట్టుకుని స్నేహితులతో కలిసి అమ్మాయిలను వేధింపులకు గురి చేశాడు. ఈ విషయం తెలుసుకున్న నలుగురు కుర్రాళ్లు.. అమ్మాయిల ఇంట్లో చెప్పాడు. దీంతో వారిని బంధించి చిత్రహింసలకు గురిచేశాడు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి బహిర్గతం కావడంతో బసవ రమణ బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకొచ్చాయి.కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేరు చెప్పుకుని బసవ రమణ అనేక దందాలు, అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. కేంద్రమంత్రి పేరు వాడుకుని షాపింగ్ మాల్స్ బార్లకు వెళ్లి బిల్లులు చెల్లించకుండా బెదిరింపులకు తెగబడ్డాడు. ఇలా ఎన్నో ఏళ్ల నుంచి దుర్మార్గాలకు పాల్పడుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వ నాయకులు పట్టించుకోకపోవడం గమనార్హం. కాగా, బవస రమణ శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకర్‌కు సన్నిహితుడు అని కూడా తెలుస్తోంది. పాలన చేతగాకపోతే..

ఊరూరా ఇలాంటి దుర్మార్గులే రాజ్యమేలుతారు అనేదానికి ఇంతకంటే ఉదాహరణ కావాలా అని చంద్రబాబు నాయుడిపై వైసీపీ మండిపడింది

# దొంగ మల్లన్న జాతరకు వేళాయె..! ఈనెల 30 వరకు ఉత్సవాలు

**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగమల్లన్నగా.. షష్టి మల్లన్నగా పూజలు అందుకుంటున్నారు. ఏటా మార్గశిర మాసం శుద్ధపంచమితో మొదలుకొని షష్టిఏడు వారాలపాటు భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఉత్తరాన 62 కిలోమీటర్ల దూరంలో.. జగిత్యాల జిల్లాకు తూర్పున 12 కిలోమీటర్ల దూరంలో స్వామివారి ఆలయం ఉంది. ఈనెల 6 నుంచి 30 వరకు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి. భక్తిశ్రద్ధలతో దండివారంతో బోనాలు సమర్పిస్తారు.జాతర విశిష్టత.ఆలయంలో ఏటా మార్గశిరమాసం శుద్ధ పంచమి రోజున మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, దండివారం జాతర, నాగవెల్లితో మహావైభవంగా ప్రారంభమై మార్గశిర బహుళ త్రయోదశి చివరి రోజు వరకు షష్టిఏడు వారాలు జాతర సాగుతుంది. స్వామి వారికి ప్రీతికరమైన ఆది, బుధవారాల్లో జాతర భక్తులతో సందడిగా ఉంటుంది. భక్తులు మల్లన్నను



దర్శించుకుని పట్నాలు వేసి బోనాలు సమర్పిస్తారు.నేడు స్వామి వారి కళ్యాణం.డిసెంబర్ 6న రాత్రి 9 గంటలకు స్వామివారి కళ్యాణం, 7న దండి వారం, 9న సోమవారం నాగవెల్లి (పెద్దపట్నం), అగ్ని గుండాలు, 11నుంచి ప్రతి ఆది, బుధవారాల్లో జాతర ఉంటుంది. చివరి రోజు ఈనెల 30న సోమవారం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చండిహవనం, పూర్ణాహుతితో జాతర ముగుస్తుంది.ఆర్టీసీ ప్రత్యేక బస్సులుదండి వారంతో ఈనెల 30 వరకు జరిగే జాతర సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తుంది. జగిత్యాలలోని పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో విక్రమ్, ఫౌండర్ ట్రస్టీ శాంతయ్య తెలిపారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ఇబ్బందులు ఉండొద్దు - జిల్లా ఎస్పీఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మల్లన్నపేటలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. క్యూలైన్లు, పార్కింగ్ సౌకర్యంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పర్సనల్ లోన్ తో స్టాక్స్ లో ఇన్వెస్ట్ చేస్తున్నారా?.. ఈ రిస్క్ ఉన్నాయి చూడండి

**హైదరాబాద్ :** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే ఉద్దేశ్యంతో బ్యాంక్ ల నుంచి పర్సనల్ లోన్ తీసుకోవడంలో రిస్క్ తో పాటు అడ్వాంటేజెస్ కూడా ఉన్నాయి. స్టాక్స్ లో ఇన్వెస్ట్మెంట్ కోసం పర్సనల్ లోన్ తీసుకోవడంలో కొంత ప్రయోజనం ఉన్నప్పటికీ, ఆర్థిక నిపుణుల సలహాతో సరిగ్గా ప్లాన్ చేయకపోతే.. అది భారీ నష్టాలకు దారి తీయవచ్చు.పర్సనల్ లోన్స్ అంటే..పర్సనల్ లోన్ అనేది వ్యక్తిగత అవసరాలు లేదా అనూహ్య ఖర్చుల కోసం తీసుకునే రుణం. తిరిగి తీర్చే సామర్థ్యంపై ఆధారపడి ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఈ రుణాలను బ్యాంక్ లు, ఫైనాన్స్ సంస్థలు ఇస్తుంటాయి. ఈ రుణాన్ని సులభంగా పొందవచ్చు. సెక్యూర్డ్ లోన్లతో పోలిస్తే రుణాలు ఇచ్చే బ్యాంక్ లు లేదా ఫైనాన్స్ సంస్థలకు రిస్క్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి వ్యక్తిగత రుణాలకు సాధారణంగా అధిక వడ్డీరేటు ఉంటుంది. వ్యక్తిగత రుణాలపై అందించే వడ్డీ రేట్లు సంవత్సరానికి 16% నుండి 44% మధ్య ఉంటుంది. ఇవి సాధారణంగా మీ క్రెడిట్ స్కోర్, గత క్రెడిట్ హిస్టరీ, రుణదాతతో మీ సంబంధంపై ఆధారపడి ఉంటాయి ు.పర్సనల్ లోన్స్ తో స్టాక్స్ లో పెట్టుబడులు: ప్రయోజనాలుపర్సనల్ లోన్ తీసుకుని స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టడంలో కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ లేదా స్టాక్స్ లో భారీ మొత్తాన్ని ఇన్వెస్ట్ చేయాలనుకుంటే, వాటిపై నుంచి వచ్చే రాబడులపై నమ్మకం ఉంటే, పర్సనల్ లోన్ తీసుకోవడం తెలివైన చర్య అవుతుంది.వ్యక్తిగత రుణాల ద్వారా, నిధులను త్వరగా యాక్సెస్ చేయవచ్చు. తద్వారా ఐపీఓ , ఇతర టైమ్ సెన్సిటివ్ స్టాక్స్ లో పెట్టుబడి పెట్టవచ్చు.వ్యక్తిగత రుణాల మరో ప్రయోజనం, ఇవి తీసుకోవడానికి ఎలాంటి తనఖా లేదా పూచీకత్తు అవసరం లేదు. అందువల్ల, మీరు నష్టపోయినా, మీ స్థిరాస్తులను కోల్పోరు.వ్యక్తిగత రుణాన్ని పెట్టుబడి అవసరాల కోసం ఉపయోగించడం మంచి అవకాశమని రెలిగేర్ ఫిన్వెస్ట్



సీఈఓ పంకజ్ శర్మ అన్నారు. "స్టాక్స్ లో పెట్టుబడి పెట్టడం లేదా చిన్న వ్యాపారాన్ని ప్రారంభించడం వంటి ఆశాజనక వెంచర్లకు వ్యక్తిగత రుణాలు నిధులను త్వరగా అందిస్తాయి. అవి సరళమైన దరఖాస్తు ప్రక్రియను కలిగి ఉంటాయి" అని వివరించారు.పర్సనల్ లోన్స్ తో స్టాక్స్ లో పెట్టుబడులు: రిస్క్వ్యక్తిగత రుణాలకు సాధారణంగా మార్కెట్లోని ఇతర రుణాలతో పోలిస్తే అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. అందువల్ల, మీ రుణంపై వసూలు చేసే వడ్డీ మీ పెట్టుబడి రాబడి కంటే ఎక్కువగా ఉంటే, పెట్టుబడి కోసం వ్యక్తిగత రుణం తీసుకోవడం నష్టమే.స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ యొక్క అస్థిరత కారణంగా రిస్క్ తో కూడిన పెట్టుబడులు. అందువల్ల, మీరు లాభం పొందుతారనే గ్యారంటీ లేదు. పెట్టుబడి రాబడుల నుండి రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించగలుగుతారన్న గ్యారెంటీ ఉండదు. అందువల్ల ఇతర ఆదాయ మార్గంతో వ్యక్తిగత రుణాలను తీర్చే పరిస్థితి లేకపోతే, పర్సనల్ లోన్స్ తో స్టాక్స్ (%రశీషెని ఝతీనెవె%) లో పెట్టుబడులు పెట్టడం రిస్క్ తో కూడుకున్నదే.మీరు మీ పెట్టుబడి నుండి లాభం పొందడంలో విఫలమై, రుణాన్ని సకాలంలో చెల్లించలేకపోతే, మీరు తీసుకున్న రుణ భారం పెరిగిపోతూ ఉంటుంది. ఇది మిమ్మల్ని అప్పుల ఊబిలోకి నెడ్తుంది. ఈఎంఐలను సకాలంలో చెల్లించనట్లయితే, మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. అది భవిష్యత్తులో మీరు తీసుకోబోయే రుణాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.సాధారణంగా వ్యక్తిగత రుణాలకు వడ్డీ రేట్ ఎక్కువగా ఉంటుంది. రీపేమెంట్ టర్మ్ తక్కువగా ఉంటుంది. అందువల్ల, పర్సనల్ లోన్ తీసుకుని పెట్టుబ డులు పెట్టే ముందు అన్ని రిస్క్ లు, ప్రయోజనాలను బేరీజు వేసుకోవడం సముచితం.పెట్టుబడుల కోసం వ్యక్తిగత రుణం తీసుకునే ముందు గమనించాల్సిన అంశాలుమార్కెట్లో పెట్టుబడి పెట్టడం రిస్క్ లతో కూడుకున్నది. అది మిమ్మల్ని అప్పు ల్లోకి నెట్టవచ్చు. అందువల్ల, మీ సామర్థ్యాలను అర్థం చేసుకో వడం, అంచనా వేసుకోవడం చాలా ముఖ్యం.మీ పెట్టుబడి నుండి మీరు ఆశిస్తున్న రాబడిని, మీరు చెల్లించే వడ్డీని కంపేర్ చేయండి. మీరు చెల్లించే వడ్డీ కన్నా మీ పెట్టుబడులపై రాబడి ఎక్కువగా ఉంటుందని నిశ్చయించుకోండి. రాబడులు ఎక్కువగా లేకపోతే పర్సనల్ లోన్ తీసుకోవడం మంచిది కాదు.పెట్టుబడి పెట్టే ముందు, మీకు ఇతర స్థిరమైన ఆదాయ మార్గం ఉండేలా చూసుకోండి. ఒకవేళ పెట్టుబడిపై నష్టాలను ఎదుర్కొన్నట్లయితే రుణాన్ని తిరిగి చెల్లించడానికి అదనపు నిధులు ఉన్నాయని నిర్ధారించుకోండి.వ్యక్తిగత రుణాలతో పాటు, మీ బడ్జెట్ కు బాగా సరిపోయే ప్రత్యామ్నాయ ఎంపికలను కూడా అన్వేషించండి.

ముగింపుపెట్టుబడుల కోసం వ్యక్తిగత రుణం తీసుకోవడం రిస్క్ తో కూడుకున్నది. ఏదైనా ఊహించని నష్టాలను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉంటేనే ఆ నిర్ణయం తీసుకోవాలి. సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యం. నష్టాలు ఎదురైతే, ఉపయోగించగల అత్యవసర నిధులను సిద్ధంగా ఉంచుకోవాలి. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు మార్కెట్ నియమనిబంధనలతో పాటు చేసుకోవడం మంచిది.

# తెలంగాణ తల్లి కాదు.. చేయి గుర్తు తల్లి..! సీఎం రేవంత్ నిర్వాకం ఇదీ..!!

**హైదరాబాద్ :** తెలంగాణ సంస్కృతి, అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దాడి చేసేందుకు సిద్ధమైంది. దాదాపు 60 ఏండ్ల పాటు తెలంగాణ ప్రాంతాన్ని నిలువెత్తునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మరోసారి తెలంగాణ సంస్కృతిని రూపుమాపేందుకు కుట్రలు చేస్తోంది. అందుకు నిలువెత్తు నిదర్శనం.. నేటి రేవంత్ సర్కార్ రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహమే. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ రూపం మొత్తాన్ని మార్చేశారు. తెలంగాణ సంస్కృతికి ఎంతో నిదర్శనమైన బతుకమ్మను లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ రూపొందించింది. దీంతో రేవంత్ సర్కార్‌పై తెలంగాణ మేధావి లోకం, కవులు, రచయితలు, కళాకారులు తీవ్ర స్థాయిలో నిప్పులు చెరుగుతున్నారు.బతుకమ్మ లేకుండా విగ్రహం తయారీ ఉద్దేశ్యమేంటి..? తెలంగాణ ఉద్యమంలో ఆడబిడ్డలను ఏకం చేసిన బతుకమ్మను లేకుండా ఎలా చేస్తారు..? తెలంగాణ సంస్కృతిలో ప్రధానమైనది బతుకమ్మ కాదా..? తెలంగాణ తల్లి విగ్రహం చేతులెత్తి మొక్కేలా ఉండాలా..? లేక ఓ సాధారణ ప్రతిమలా ఉండాలా..? దైవత్వం ఉట్టిపడే తెలంగాణ తల్లి విగ్రహానికి చేయి గుర్తు తల్లి విగ్రహం ప్రత్యామ్నాయమా..? రేవంత్‌కు సోయిలేకపోతే మంత్రులకు, నేతల కన్నా సోయి లేదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేధావులు ప్రశ్నిస్తున్నారు.తెలంగాణ తల్లి కాదు.. చేతి గుర్తు ప్రచారకర్తలా ఉందని మేధావులు, రచయితలు ధ్వజమెత్తుతున్నారు. గుండెల్లో లేని తెలంగాణ తనం గద్దెనెక్కితే వస్తదా.. అని



మండిపడుతున్నారు. మరోసారి సీఎం రేవంత్ రెడ్డి తన అక్కసును బయటపెట్టుకున్నారని నిప్పులు చెరుగుతున్నారు. తెలంగాణ తల్లి అస్తిత్వాన్ని రూపు మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేశారు. చేతి గుర్తు తల్లిగా విగ్రహ తయారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యకర్తలా విగ్రహం ఉంది. దేవతారూపం లేకుండా కాంగ్రెస్ కార్యకర్తగా చేయి గుర్తు తల్లి.. పార్టీ రంగులు, అలంకరణలు, చేతి గుర్తును ప్రమోట్ చేసేలా డిజైన్ ఉందంటూ మేధావులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేరేడుచర్లలో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**నేరేడుచర్ల : డిసెంబర్ 06, :** నేరేడుచర్ల ప్రధాన కూడలి నందు ప్రపంచ మేధావి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం,మహా నేత భారత రాజ్యాం గానికి ప్రాణం పోసిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, సమ సమాజ స్వాప్నికుడు దళిత బహుజనుల వర్గాల ఆశా జ్యోతి అని సమానత్వం సామరస్యం మరియు సామాజిక న్యాయం కోసం సాటిలేని కృషి చేసిన మహోన్నత మహనీయులు అంబేద్కర్ అని భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ అని, భారత రాజ్యాంగ రచన కోసం ప్రపంచంలోని అన్ని ప్రజాస్వామ్య దేశాలు పర్యటించి అనేక లోతైన అధ్యయనాలు చేసి తరతరాలుగా అణచివేయబడుతున్న దళిత గిరిజన వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగనికృషి చేసిన మహనీయుడు అని ఆయన అన్నారు. ఎంత కాలం బతికామన్నది ముఖ్యం కాదని ఎంత గొప్పగా జీవించామన్నది ముఖ్యమన్న ఆ మహనీయుడి స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆయన కోరారు. భారత స్వతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహా నేత అని ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మర్రి నాగేశ్వరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు యడవల్లి చంద్రయ్య యడవెల్లి అరుణ్, వడ్లమూడి ఉపేందర్, మంద కాంతయ్య,పోతుగంటి మధు,ఇంజమూరి వెంకటేశ్వర్లు, ఆకారం వెంకటేశ్వర్లు బెల్లంకొండ గోవిందు గౌడ్, చిలకరాజు శ్రీను, దొరపల్లి వెంకటేశ్వర్లు, ఏసు, రవి, సామాజిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 68వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతివేడుకలు



**కాగజ్ నగర్ :డిసెంబర్ 06,:**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ పట్టణంలో విశ్రాంతి ఉద్యోగులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా విశ్రాంత ఉద్యోగ భవనంలో, సంఘ అధ్యక్ష కార్యదర్శులు జయ దేవ అబ్రహం, శివప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన ంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని వారు చూపిన బాటలో నడిచి ఐకమత్యంతో దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు కలిసి ఈ దేశాభివృద్ధికి పాటుపడుతూ ఈ రాజ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె , ప్రేమ్ కుమార్,ఏఈ మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇకా తెలంగాణ గ్రామీణ బ్యాంక్

**ఎపిజీవిబి బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్ రావ్**



**గరిడేపల్లి : డిసెంబర్ 06, :** గరిడేపల్లి మండలంలోని కోదండరాంపురంలో శుక్రవారం రోజు ఏపీజీవీబీ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్యాంకు మిత్ర మచ్చ తిరోజా ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిడేపల్లి ఏపిజివిబి బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇక తెలంగాణ గ్రామీణ బ్యాంక్ టీజీబీగా మారింది అని ఇప్పటివరకు తెలంగాణలోని కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితమైన మన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఏపీజీవీబీ ఇక రాష్ట్రమంతటా విస్తరించనుంది మన వాళ్ళతో మన బంధాలను మరింత పెంచుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ టీజీబీ పేరుతో 2025 జనవరి 1వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా బ్యాంకుల సరసాన చేరనుందని అయన అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ శాఖలల్లో మరెన్నో సేవలతో మీ ఆర్థిక అభివృద్ధికి గొప్ప భాగస్వామిగా మారనుంది అని ఏపిజివిబి బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ తెలి పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపీజీవీబీ గరిడేపల్లి బ్యాంకు మేనేజర్ మల్లి కార్జున్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సా యినాథ్ బ్యాంకు మిత్ర మచ్చ తిరోజ సంఘాల సభ్యులు గ్రామస్తులుతదితరులు పాల్గొనడం జరిగింది.

## స్వశక్తితో దేశం గర్వించే స్థాయికి ఎదిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**కూకట్ పల్లిబీ డిసెంబర్ 06,:**స్వశక్తితో దేశం గర్వించే స్థాయికి ఎదిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు సదాస్మరణీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మూసాపేట వై జంక్షన్ లోని ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో కృషి పట్టుదల తో రాజ్యాంగం రాసే స్థాయికి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, సంజీవరావు, మైఖేల్, శివ చౌదరి ,రమణ ,రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి



**విజయనగరం జిల్లా మెంటాడ ,డిసెంబరు 6** భారత రాజ్యాంగ రూపకర్త దళిత కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి మండలంలో పెద్ద చామలాపల్లి గ్రామంలో సర్పంచ్ బాయి అప్పారావు ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకుడు వడ్డీ చిన్నా రావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లా డుతూ అనగారిన దళిత కుటుంబంలో జన్మించి మేధావుల జాబితాలో మొదట స్థానమున నిలబడి భారత రాజ్యాంగ సృష్టికర్త ప్రపంచ మేధావి కుల మత జాతి విభేదాలు లేకుండా సమానత్వం కొరకు పోరాడిన ఏకైక వ్యక్తని మహానుభావుడని ఆయనను కొనియాడారు.

దేశ విదేశాలలో భార తదేశ ఖ్యాతిని నలు దిశలకు చాటి చెప్పిన మహనీయుడని ఆయన ఆశయాలకు ఆలో చనలకు నేడు రాజకీయ నాయకులు తూట్లు పొడుస్తున్నారని వాటిని కాపాడవలసిన ఆవ శ్యకత ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. దళితులు నేడు ఉన్నత శిఖరాలను అవరోధించడానికి ఆయన ప్రవేశపెట్టిన రిజర్వేషన్లు నియమ నిబంధనలు అందరూ జ్ఞాపకం చేసుకోవాలని గు ర్తు చేశారు. అనంతరం పేద నిరుపేదలకు దుప్పట్లను చీరలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘ నాయకులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన కాటన్ మిల్లును సందర్శించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట: డిసెంబర్ 06** :నారాయణపేట జిల్లా లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో ఇటీవల అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కాటన్ మిల్లు యజమాని శ్రీనివాస్ లావూటి, ఫౌండేషన్ సభ్యులతో భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి కలిసి అగ్ని ప్రమాద ఘటనాస్థలాన్ని సందర్శించారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 20 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని యజమాని శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రాంతంలో అగ్నిమాపక స్టేషనులో ఒక్క వాహనమే ఉండటం వల్ల త్వరగా ప్రమాదాన్ని నివారించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలో హర్ష ఎలక్ట్రానిక్స్ షాపును ప్రారంభించిన నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ



**గుర్రంపోడు : డిసెంబర్ 06 :**నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో బొడ్రాయి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన హర్ష ఎంటర్ప్రైజెస్ ఈ బైక్స్ మరియు ఎలక్ట్రానిక్స్ షోరూం ను శుక్రవారం నాడు నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం,సి కోటిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు. అదేవిధంగా ప్రొప్రైటర్ వనమాల మహేందర్ మాట్లాడుతూ మా వద్ద ప్రతి 25 మంది కస్టమర్లకు ఒక లక్కీ డ్రా నిర్వహిస్తామని, ప్రతి ఈవి వెహికల్, మరియు 43 ఇంచుల ఎల్ఈడి టీవీ కొనుగోలు చేసిన కస్టమర్లు అందరికీ ఖచ్చితమైన బహుమతి లక్కీ డ్రా ద్వారా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, గాలి రవికుమార్, మంచికంటి వెంకటేశ్వర్లు, నాగులవంచ తిరుపతి రావు, సయ్యద్ మియా, మేడి వెంకన్న, వెలుగు రవి, వనమాల కామేశ్వర్, తగుల్ల యాదయ్య, నాగులవంచ రామారావు, కొండ్రపల్లి గిరి, ఇస్మాయిల్, సయ్యద్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి శాసనసభ్యునికి వినతి పత్రం



**ఓదెల : డిసెంబర్ 9** :ఈరోజు ఓదెల మండలం, హరి పురం గ్రామంలో వివిధ శుభాకార్యములుకు విచ్చే సిన పెద్దపల్లి శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి చింత కుంట విజయరామణారావు, కాంగ్రెస్ సినియర్ నాయకులు ఎదవెల్లి విజయపాల్ రెడ్డ్ ఇంటికి వచ్చిన సందర్బంగా పెద్దపెల్లి ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఇద్దరు కలిసి పలు అభివృద్ధి పనులను గురుంచి వివరించడం జరిగింది, హరిపురం నుండి కనగర్తి వరకు రోడ్ మంజూరు చేసినందుకు మా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. దానితో పాటు రెండు లింకు రోడ్లు మకోటి రాజయ్య బావి నుండి పిట్టాలెల్లయ్య పల్లె వరకు, మరియు మకోటి రాజయ్య బావి నుండి గోపు తిరుపతి రెడ్డ్ పొలం వరకు మంజూరు ఇవ్వాలని కోరడమైనది, ఇట్టి విషయం పై శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో అంబుల బిక్షపతి, గాజుల శివశంకర్, గంధం శ్రీనివాస్, అటెపల్లి రవి, మద్దెల గట్టు యాదవ్, తుమ్మల బాపు, గుండేటి కొమురయ్య, అసరి పెద్ద ఎర్రయ్య, మారావేణి రామస్వామి, కాసారపు ఐలయ్య, గుండేటి కానుకయ్య, తుమ్మల కొండయ్య తుమ్మల సురేష్, మకోటి లక్ష్మమయ్య గడ్డం బన్నీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ చెన్నారావుపేట కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**చెన్నారావుపేట,6 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా చెన్నారావుపేట బ్రాంచ్ కార్యాల యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఫీల్ ఆఫీసర్ కట్టయ్య, కాషేయర్, ఇబ్రహీం ఖాన్, అటెండర్ బాబు, రాజు, ఎస్బిఐ లైఫ్ అడ్వైజర్ జన్ను రాజశేఖర్, పసునూటి రజినికుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన సిర్పూర్(టి)మహర్ సంఘం నాయకులులి



**సిర్పూర్ టౌన్ డిసెంబర్ 6,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని అంబేద్కర్ భవ న్ లో డాక్టర్ బాబా సాహె బ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సిర్పూర్ లోని. అంబేత్కర్ భవన్ నందు భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు.జండా ఆవి ష్కరణ చేసి మౌనం పాటిం చారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేసిన అనంతరం దుర్గం వసంతరావు మా ట్లాడుతూ! భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన హానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించామని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ దళిత కిరణం అనగారిన దళిత కుటుంబంలో జన్మించి మేధావుల జాబితాలో మొట్టమొదటి స్థానములో ఉన్న భారత రాజ్యాంగ సృష్టికర్త, ప్రపంచ మేధావి ,మత, జాతి భేదాలు లేకుండా సమా నత్వం కొరకు పోరాడిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారిని స్మరించుకుంటూ ఈవర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు.భారతదేశ ఖ్యాతి ని దేశంలో నలు మూలలకు వ్యాప్తి చేసి చాటి చెప్పి న మహనీయుడని ఆయన ఆశయాలకు,ఆలోచన లకు ,నేడు రాజకీయ నాయకుడు తూట్లు పొడుస్తున్నారని వాటిని కాపాడవసిన బాధ్యత,ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.దళితులు నేడు ఉన్నత శిఖరాలను అవరోదించడానికి ఆయన ప్రవేశపెట్టిన రిజర్వేషన్లు నియమ,నిబంధనలు అందరూ జ్ఞాపకం చేసు కోవాలని గుర్తు చేశారు. దళిత సమాజం ప్రతి ఒక్క రు రాజకీయాల్లోకి రావల సిన అత్యవసరం ఎంతో గానో ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టీ) మహర్ సంఘం మండల అధ్యక్షుడు నగరాడే రాజు,టౌన్ అధ్యక్షుడు దేవదాస్,గౌరవ అధ్యక్షలు దుర్గం శివరం దుర్గం విక్రమ్, దుర్గం తిరుపతి, దుర్గం వసంత్ రావు,రాంటెంకే పత్రు శంభర్కర్, సంజయ్,దుర్గం తులసిరామ్ జాడ గణేష్,తుకారాం కమరే, సురేష్ , కామారే,సునీల్ దుర్గం ప్రశాంత్,దుర్గం సునీ ల్,తదితరులు పాల్గొన్నారు.


## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి**

**అనంతగిరి :డిసెంబర్ 6.** :డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి అన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అనంతగిరి రిజిస్టర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మురళి డా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు.పూజ్యమైన బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు.రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి వ్యక్తి అని కోనియాడారు.దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారు. అంటూ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నకిరికంటి కరుణాకర్, గరిడేపల్లి రాము కొత్తపల్లి ఉపేందర్,అడ్వకేట్ దావీద్,కాసాని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో గేదె మృతి



**సిర్పూర్ :డిసెంబర్ 06**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని సిర్పూర్( టి )మండల చీలపల్లి గ్రామానికి చెందిన జెల్ల నాగేష్ అనే రైతుకు చెందిన గేదెను శుక్రవారం పులి దాడి చేసి హతమార్చింది. చీల పల్లి ం కొత్తగూడెం గ్రామాల మధ్య అటవీ పరి సర ప్రాంతాల్లో గల గుట్ట శివారులో పశువులు మేత మేస్తుండగా మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో గేదెను పులి హత మార్చింది. ఈ మేరకు అటవీశాఖ అధికారులు ఘటన స్థలాన్ని సందర్శించి పులి దాడి చేసినట్లుగా నిర్ధారించారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపికైన సాయితేజ



**వరంగల్: డిసెంబర్ 6**
నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తొమ్మిదవ తరగతి చదువుతున్న భూమా సాయి తేజ అం డర్ 17వ విభాగం సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనాడు. ఈనెల 7వ తేదీ నుండి నిజామబాద్ జిల్లా ఆర్మూర్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొననున్న సాయి తేజను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అనురాధ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు నాగరాజు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించినారు.

## రాష్ట్రంలోని హెూంగార్డుల డీఏ పెంపు



**హైదరాబాద్ : డిసెంబర్ 6,** రాష్ట్ర ంలోని హెూంగార్డుల డీఏ( కరువు భత్యం) పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. డీఏను రూ .921 నుంచి రూ.వెయ్యికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.వీక్లీ పరేడ్ అలవె న్స్‌ను రూ.100 నుంచి రూ.200కు పెంచి ంది. అలాగే విధుల్లో చనిపోయిన హెూంగార్డుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఇది అమలులోకి వస్తుందని ఆదేశాలు జారీ చేసింది.

# తడ్కల్ లో 68 వ మహాపరినిర్వాన్ దివస్

**మహాపరినిర్వాన్ దివస్,ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన,భారత రాజ్యాంగ నిర్మాత,దార్శనిక నాయకుడు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి**

**సంగారెడ్డి,కంగ్టి,డిసెంబర్ 06 :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించారు.అంబేద్కర్ భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి.అంబేద్కర్ దళితుల ఇతర అణగారిన వర్గాల హక్కుల కోసం బలమైన న్యాయవాది.సామాజిక సమానత్వం కోసం కృషి చేస్తూ కుల వ్యవస్థ, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు.దళిత వర్గానికి చెందిన అంబేద్కర్ విదేశీ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన మొదటి వ్యక్తి.అతను విద్యలో ఛాంపియన్ ప్రజలను, ముఖ్యంగా దళితులను స్వయంగా చదువుకునేలా ప్రోత్సహించాడు.
డా. అంబేద్కర్ 1956 లో బౌద్ధమతాన్ని స్వీకరించారు, దళితులను సామూహికంగా బౌద్ధమతంలోకి మార్చడానికి నాయకత్వం వహించారు.స్వాతంత్ర్యా అనంతరం భారతదేశ తొలి న్యాయ మంత్రిగా పనిచేశారు.సామాజిక న్యాయం మరియు సమానత్వంపై అంబేద్కర్ రాసిన రచనలు భారతీయ సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపాయి. డాక్టర్ అంబేద్కర్ డిసెంబ



ర్ 6,1956న కన్నుమూశారు. ఆయన వారసత్వాన్ని గౌరవించటానికి ఏటా మహాపరినిర్వాన్ దివస్‌ను జరుపుకుంటారు.సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పుష్పగుచ్చాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ భారతదేశంలోని పేద అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను గౌరవించే ముఖ్యమైన రోజు డిసెంబర్ 6వ తేదీన జరుపుకునే మహాపరినిర్వాన్ దివస్ అన్నారు.అతను భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పిగా ప్రసిద్ధి చెందాడు,ఇది పౌరులందరికీ వారి నేపథ్యంతో సంబంధం లేకుండా సమానత్వాన్ని నిర్ధారిస్తుందని అన్నారు.డా.బి.ఆర్.అంబేద్కర్ దళితుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఈ రోజున ప్రజలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషిని భారతీయ సమాజంలో ఆయన తీసుకువచ్చిన మార్పులను స్మరించుకుంటారు. మహాపరినిర్వాన్ దివస్ న్యాయం,సమానత్వం, న్యాయమైన విలువలను ప్రతిబింబించే సమయం, ఇది నేటికీ భారతదేశాన్ని ప్రభావితం చేస్తుంది. అంబేద్కర్ జీవితం కీలకాంశాలను, సమానమైన, న్యాయమైన,సమాజాన్ని సృష్టించడానికి అతని అంకితభావాన్ని నేర్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, నాయకులు కోటగిరి మనోహర్, బ్రహ్మానంద రెడ్డి,తట్టి వీరేశం, కృష్ణారెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ కి నివాళులు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 06.** కాగజ్నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు కోనేరు వంశీకృష్ణ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, కీర్తి శ్రీనివాస్, ఆనందరావు, ప్రసాదులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం**

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 06, :**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రాలను వికలత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుక^న్న తర్వాత సకాలంలో సదరం శిబిరానికి హాజరుకావాలని తెలిపారు.
ఈ నెల 9న మూగ/చెమిటి, 10న కంటి చూపు, 23న మానసిక వైకల్యం, 24న ఎముకలు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన మొగిలి శేఖర్

**నాగర్ కర్నూల్ జిల్లా, వంగూర్ : డిసెంబర్ 6,** అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా .నాగర్ కర్నూల్ జిల్లా, వంగురు మండలం, పోల్కంపల్లి గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మొగిలి శేఖర్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయన పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేశారు అన్నారు. అయన మన అందరికి ఆశ జ్యోతి, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత అని, అయన పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శం అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంకు సత్యం,టి . జానకిరాములు, జూపల్లి జంగయ్య, ఎంకు వెంకటయ్య మరియు తదితరులు పాల్గొన్నారు



మొగిలి శేఖర్,సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 రాష్ట్ర జాయింట్ సెక్రటరీ

## ఈ నెల 9న తెలంగాణ బంద్




**హైదరాబాద్: డిసెంబర్ 6, :**ఈనెల 9న తెలంగాణ బంద్ కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ములుగు జిల్లాల్లో జరిగిన ఎన్కౌంటర్ కు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్కు పిలుపునిచ్చినట్టు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు.. పోకలమ్మ వాగు వద్ద జరిగిన ఎన్కౌంటర్లో మొత్తం ఏడుగులు మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇక అటు ఏటూరునాగారంలో మావోయిస్టుల ఎన్కౌంటర్పై బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏటూరునాగారంలో మావోయిస్టుల ఎన్కౌంటర్పై మాకు అనుమానాలు ఉన్నాయని బాంబ్ పేల్చారు. ఫేక్ ఎన్కౌంటర్లు ఎప్పటికైనా తప్పే.. గతంలో కేసీఆర్ కూడా ఎన్కౌంటర్లకు ఒప్పుకోలేదన్నారు..

## బాబు జగజీవన్ రావు కాలనీలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రముఖులు

**నారాయణపేట జిల్లా : డిసెంబర్ 6,** :భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డా : బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి బాబు జగజీవన్ రామ్ కాలనీ యందు ఘనంగా జి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహాను భావుడు, ప్రపంచ జ్ఞాని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడన్నారు.



18 సంవత్సరాల నిండిన ప్రతివారికి ఓటు హక్కు కల్పించిన దార్శనికుడు అన్నారు. ఈ కార్యక్రమంలోజె. రాములు, డేవిడ్ (డీఎస్పీ ) హాజమ్మ, మహారాజ్, బస్వారాజ్, కోరిమారెప్ప ( బి ఎస్ పి )కనకప్ప రిటైర్డ్. ఐసీ డి ఎస్ , ఆశోక్ టీచర్, పెద్దన్న, జె. శంకర్ ఆర్.ఎం.పి, కాలనిలోని యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన కాటన్ మిల్లును సందర్శించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా: డిసెంబర్ 7** నారాయణపేట జిల్లా లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో ఇటీవల అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కాటన్ మిల్లు యజమాని శ్రీనివాస్ లావూటి, ఫౌండేషన్ సభ్యులతో భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి కలిసి అగ్ని ప్రమాద ఘటనాస్థలాన్ని సందర్శించారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 20 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని యజమాని శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రాంతంలో అగ్నిమాపక స్టేషనులో ఒక్క వాహనమే ఉండటం వల్ల త్వరగా ప్రమాదాన్ని నివారించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన మహిళా క్రీడాకారిణుల కబడ్డీ శిక్షణా శిబిరం



**వరంగల్,:డిసెంబర్ 6,** వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ నెల 23న వరంగల్ జిల్లా జట్టుకి ఎంపిక కాబడిన మహిళా క్రీడాకారిణులకు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఆదేశానుసారం ఖిలా వరంగల్ మండలంలోని కరీమాబాద్ రామస్వామి టెంపుల్ గ్రౌండ్ నందు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మీర్జా అత్తర్ ఆధ్వర్యంలో 26 నవంబర్,2024న భోజనం వసతితో పాటు కోచింగ్ క్యాంపు ప్రారంభమై,
5 డిసెంబర్ 2024 న విజయవంతంగా ముగి సింది.ఈ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్య క్షుడు ఆర్. రామ్ రెడ్డి , తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మరియు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్, ట్రెజరర్ ముఖర్జీ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బండి కుమారస్వామి ,వైస్ ప్రెసిడెంట్ లు గోగు నారాయణ, మవ మ్మద్ షాబీర్ అలీ, డాక్టర్ రమేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్, జాయింట్ సెక్రెటరీ మల్లికార్జున్,ఎస్ కె హసన్, కబడ్డీ సీనియర్ ప్లేయర్ లు శ్రీకాంత్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్ . అంబేద్కర్ "వర్ధంతి వేడుకలు

**ఘనంగా నివాళులు అర్పించిన డాక్టర్.నెమ్మాది ఉపేందర్..అమరగాని సరిత**



**మునగాల : డిసెంబర్ 06,**
డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ప్రాథమిక పాఠశాల తాడువాయి తండా నందు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లాడుతూ.. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ జీవితం బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎదగాలని అన్నారు.బాబాసాహెబ్ బి.ర్.అంబేద్కర్ భౌతికంగా మనకు దూరమైనప్పటికీ, "భారత రాజ్యాంగం "రూపంలో ప్రతి భారత పౌరునికి "రక్షణ కవచం"గా ఉంటూ చిరస్మరనీ నీయుడిగా చరిత్రలో నిలిచిపోయారు.. ఈ దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, సమాఖ్య స్ఫూర్తి కి, ప్రతి రూపం బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్.అంబేద్కర్ జీవితం "అని అయన అన్నారు.అనంతరం బాబాసాహెబ్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలవేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరగాని సరిత,అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, ఆయా తులసి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ సైదమ్మ, స్కావెంజర్ భీముడు, యువకులు కృష్ణ, సాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల



**ఓదెల : డిసెంబర్ 6 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హరిపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది, ఈ సందర్భంగా ఐలయ్యయాదవ్ మాట్లాడుతూ ఆర్టికల్ 3 రాజ్యాంగంలో వ్రాయటం వలన తెలంగాణ సాధించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కాసారపు శ్రీనివాస్, గాజుల శివశంకర్, అసరి ఎర్రయ్య, అసరి రాయకొంరయ్య, గుండేటి కొమురయ్య, కాసారపు ఐలయ్య, తుమ్మల బాపు, బొమ్మ రాజయ్య, జంగం కొమురయ్య, తోట్ల రాయకొంరయ్య, అటెపల్లి బుచ్చయ్య, తుమ్మల సదయ్య, గడ్డం గణేష్, గుండేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఖిలా వరంగల్ లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించిన మంత్రి సురేఖ



**వరంగల్,:డిసెంబర్ 6,**శుక్రవారం రోజున డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవా దాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ వరంగల్ జిల్లా పడమరకోటలోని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి మహొన్నత వ్యక్తి, విద్యావేత్త, మేధావి మన దేశంలో పుట్టి, మనకు ప్రాతినిధ్యం వహించడం మన అదృష్టమని మంత్రి సురేఖ అన్నారు. అంబేద్కర్ లేని భారతదేశాన్ని అసలు ఊహించుకోలేమని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో నెలకొన్న సంక్లిష్టమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆయన రచించిన రాజ్యాంగం దేశం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్ళకు పరిష్కారాన్ని చూపిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకారమైందని మంత్రి సురేఖ అన్నారు. నాటి కాలంలో కులవివక్ష తీవ్ర నిర్బంధాలు కల్పించినా,అంబేద్కర్ పురోగమనాన్ని ఆపలేకపోయిందని అన్నారు. అదే అంటరానితనం నిర్మూలనకు తన జీవితాంతం ఆయన పోరా డారని మంత్రి గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రాతిపదికగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్రేయోరాజ్య స్థాపనకు అహర్నిహలు శ్రమిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## మరణం లేని మహనీయుడు అంబేద్కరుడికి జై భీమ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు



**గరిడేపల్లి : డిసెంబర్ 06, :** జై భీమ్ షెడ్యూల్ కులాలు మరియు గరిడేపల్లి గ్రామ వాసుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని గరిడేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనా ఎస్సై చలికంటి నరేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు ప్రతి ఒక్కరికి వాటి ఫలాలు అందుతున్నాయని, ఈనాడు ఏ వ్యవస్థ అయినా సరే అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని పొందుపరచబడిన ఆర్టికల్ ద్వారానే పనిచేస్తున్నాయని, అంతటి మహొన్నత వ్యక్తికి, మహనీయుడికి మనమందరము ఎంతో రుణపడి ఉన్నామని, ఎన్ని చేసిన వారి రుణం తీర్చుకోలేమని, ప్రతి ఒక్క యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని వారు ఇచ్చిన రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకొని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని వారు సూచించారు. ఈ సందర్భంగా జై భీమ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందరికి సుపరిచితుడని,భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. ఆ మహనీయుడు స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా , రాజ్యాంగ నిర్మాత అని, ఆ మహనీయుల బాటలో మహనీయుల ఆశయం కోసం వారు చూపించిన మార్గంలో నడవాలని, ఎంతోమందికి అండగా ఉండాలని జై భీమ్ షెడ్యూల్ కులాల వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తపల్లి రవి కోరడం జరిగింది.
యువత రానున్న కాలంలో అనేక రంగాలలో ముందుండి తమ వంతు పాత్ర పోషించాలని,ప్రతి దళిత,బీద అణగారిన వర్గాలకు అండగా ఉండాలని అయన కోరారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు జిలకర రామస్వామి,సీనియర్ జర్నలిస్ట్ బరిగెల విజయ్ కుమార్,టిడిపి గరిడేపల్లి మండల అధ్యక్షులు కీసర నాగయ్య, కాంగ్రెస్ పార్టీ గరిడేపల్లి గ్రామ మాజీ అధ్యక్షులు పిట్ట సైదులు, కంకర మిల్లు యజమాని అంబటి కృష్ణారెడ్డి, నకిరేకంటి రవి, పిట్ట రామకృష్ణ, బచ్చలకూరి నాగార్జున, ఆల్లంపల్లి శేఖర్, కొత్తపల్లి మైసయ్య, నందిపాటి రవీందర్, బొజ్జ పవన్, కొత్తపల్లి నాగరాజు, పిట్ట నాగరాజు, పిట్ట శ్రీను,మచ్చ సురేష్,అమరవారపు వినోద్, మచ్చ విష్ణు, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

**ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నిర్బంధాలా?**

**నామీద అక్కసుతో సచివాలయం గేట్లు కూడా తెరవడం లేదు : మాజీ మంత్రి కేటీఆర్**



**హైదరాబాద్, డిసెంబర్ 6:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహనీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు సకాలంలో అందించాలి

**- ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.**

**- చిన్న శంకరంపేట తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్,**




**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,6,**
మోడల్ స్కూల్, కేజీబీవీ లలో ఉన్న ప్రతి విద్యార్థి సమగ్రాభి వృద్ధికి అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం చిన్న శంకరం పేటలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ మోడల్ స్కూల్, కేజీబీవీ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 105 సంక్షేమ, రెసిడెన్షియల్, పాఠశాలలు, వసతిగృహాల్లో ,1000 అంగన్వాడి సెంటర్లు, 921 ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలుకలవని వీటన్నిటిని పట్టిష్ట పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్, డివిజనల్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పాఠశాలలతో పాటు, అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు , కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వంట ఉండే విధానంలో , వడ్డించే విధానంలో సమూల మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు .జిల్లాలో అన్ని సంక్షేమ పాఠశాలలు ఉన్నత పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో క్షేత్రస్థాయి పర్యటనలు మెనూ విషయంలో విద్యార్థుల ద్వారా సానుకూల స్పందన కనబడుతుందని , పరిస్థితులన్నీ చక్కదిద్దుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ విషయంలో కూడా ఎటువంటి సమస్యలు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయుడిలా మారి పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను కలెక్టర్ పరీక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట ఎమ్మార్వో మాన్నాన్, ఎంపీడీవో సంబంధిత ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.





# అర్హులకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కలెక్టర్ రాహుల్ రాజ్



**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,6,**
ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సర్వే నిర్వహణ అర్హులైన లబ్దిదారుల గుర్తింపు కోసం. మెదక్ కలెక్టరేట్ నుండి, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఈడియం సందీప్ ఇతర మండలాల ఎంపీడీవోలతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనిరుపేద మహిళలు, వితంతువులు, దివ్యంగులు, వ్యవసాయ కూలీలు, ట్రాన్స్ జెండర్లకు, గిరిజన, దళిత కుటుంబాల వారికి ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన వారినే లబ్దిదారులుగా ఎంపిక చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సర్వే యాప్ ద్వారా ఎంపిక చేసేలా చర్యలు తీసుకున్నా మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే నిర్వహణ ముమ్మరంగ కొనసాగుతుందని గడువు తేదీలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వలన ఆదేశించారు.. కనీసం 400 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకునేలా, ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల చొప్పున నిధులను లబ్దిదారుల ఖాతాలలో నాలుగు విడతలుగా జమ చేస్తుందని అన్నారు. పేద కుటుంబాల వారికి సైతం సామాజిక గౌరవం కల్పిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేయాలనే ఉదాత్తమమైన ఆశయంతో ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవం తంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్ర మంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం విద్యుత్ వినియోగదారుల పాలిట వరం అని కలెక్టర్ రాహుల్ రాజ్

**(మెదక్ ప్రతినిధి)డిసెంబర్,6,**
శుక్రవారం మెదక్ పట్టణం టీఎస్ ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఆరో రోజులో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకంపై కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష ,26 వేల గృహాలకు 31.36 కోట్ల వరకు గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులు వినియోగించుకున్నారని ,ఇంకను 12,000 మంది గృహ జ్యోతిలో నమోదు కావాల్సి ఉందని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు నియమించి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు 92.72 కోట్లు ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు 3.35 కోట్లు ,నాయి బ్రాహ్మణులు, రజకులకు 3.22 విద్యుత్ వినియోగం ద్వారా లబ్ధి చేకూరింది అన్నారు. జిల్లాలో వందశాతం గృహ జ్యోతి పథకం అమలైందని చెప్పారు కరెంటు రైతులకు కోతలు లేకుండా. నిరంతరాయ విద్యుత్ అందించి సమృద్ధిగా పంటలు పండించడం జరిగిందని పంజాబ్, ఆంధ్రప్రదేశ్,రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రేషన్ కార్డు కలిగి కుటుంబాలకు200 యూనిట్ల వరకు జీరో బిల్లు అందిస్తున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. రజకులకు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు గృహ జ్యోతి ఉచిత విద్యుత్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లాలో 8 సబ్ స్టేషన్స్ కొత్తగా రావడం జరుగుతుందని 25 కెవి, 63, 160 ట్రాన్స్ఫార్మర్స్ లో వోల్టేజ్ నిర్మూలనకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సమావేశాలలో మాట్లాడిన విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా 500 రూపాయలకు వంటగ్యాస్, ఫ్రీ బస్ గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఈ పథకాల ద్వారా ఒక కుటుంబం నెలకు 10,000 ఆదాయం రాయితీపొందుతున్నారని చెప్పారు. కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ అందిస్తూ, విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యుత్ శాఖ యొక్క సేవలు అభినందనీయమని కొనియాడారు.
జిల్లాల గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సూపరింటెండెంట్ డిస్కం శంకర్, డి ఈ ఆపరేషన్ మెదక్ చాన్ షరీఫ్ బాషా, తూప్రాన్ డి. ఈ ఆపరేషన్ గరుత్మంత రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్‌రావుతోపాటు కవిత నిర్బంధం

**హైదరాబాద్, డిసెంబర్ 6 :** ఎమ్మెల్యేలు, నేతల అక్రమల అరెస్టులకు నిరసనగా ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు కవిత, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, కేపీ వివేకానంద, డాక్టర్ సంజయ్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను హౌస్ అరెస్టు చేశారు. కోకాపేటలోని హరీశ్‌రావు ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఆయన బయటకి వెళ్లనీయకుండా గృహ నిర్బంధం చేశారు. దీంతో పోలీసులతో హరీశ్‌రావు వాగ్వాదానికి దిగారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించేందుకు వెళ్లకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఇక శుక్రవారం ఉదయం నుంచే ఎమ్మెల్సీ కవిత ఇంటికి పోలీసులు చేరుకున్నారు. ఆమెను ఇంట్లో నుంచి బయటకు రాకుండా చూస్తున్నారు. ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు.. వారి నివాసాల వద్ద భారీగా మోహరించారు.

# ఇన్ని నిర్బంధాలు ఎందుకు?

**రాష్ట్రంలో నియంతృత్వ పాలన : హరీశ్‌రావు**

**హైదరాబాద్,డిసెంబర్ 6 :** రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ధ్వజమెత్తారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని చెప్పారు. అదుపులోకి తీసుకున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**తూప్రాన్, డిసెంబర్,6,**
విశ్వ మేధావి అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహనేత భారత రాజ్యాంగాన్ని ప్రాణం పోసిన ఆర్థిక వేత్త న్యాయ రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహా మేధావి భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ ఆ మహనీయునికి 68 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు పసుల నర్సింగరావు, ఎస్ఐ శివానందం, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మన్నె శ్రీనివాసరావు, కోరబోయిన ప్రవీణ్, కౌన్సిలర్ మామిడి వెంకటేశం, ఉమా సత్య లింగం, అనిల్, దొంతి రాజు, సర్గల నర్సింలు కుల సంఘ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఘనంగా 68వ వర్ధంతి

**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**





**మేడ్చల్ జవహర్ నగర్** ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి నిజమైన మార్గదర్శకుడు, దిక్సూచి, గొప్ప దార్శనికుడు అని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ కార్పొరేషన్ బీజేఆర్ నగర్ శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ మార్గమే యావత్ భారతదేశానికి అనుసరణీయమని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ నర్సింహాయాదవ్, మాజీ ఎంపీటీసీ మంజుల, యువజన విభాగం అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, నాయకం భాస్కర్, ప్రభాకర్, శ్రీనివాస్, చంద్రమౌళి, వినిత్ యాదవ్, బీజేఆర్ నగరాకాలనీవాసులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం : పోలీస్ కమిషనర్





**ఖమ్మం జిల్లా** పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ. హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కొనియాడారు. 62 వ. హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని సిటీ పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ ముందుగా సాయుధ హెూంగార్డు ప్లాటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలించారు. పరేడ్ కమాండర్ గా ఇ. వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఇటీవల భారీ వరదల సమయంలో తమ ఇల్లు సైతం వరద తాకిడికి గురై కుటుంబం ఇబ్బందులలో వున్నప్పటికి అంకిత భావంతో సమాజ సేవలో నిమగ్నమైయ్యారని అన్నారు. సాధారణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ.... హెూంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర , కేరళ, మధ్యప్రదేశ్ , చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు.
నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హెూంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
అనంతరం హెూంగార్డుల స్పోర్ట్స్‌మీట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.
కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ ,అడిషనల్ డీసీపీ లా%ఆ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి , ఏసీపీ సాంబరాజు,ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్ , నర్సయ్య , హెూంగార్డు ఆర్ ఐ సురేష్, శ్రీశైలం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పివిఎం బ్రదర్స్ వారి శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

**మేడ్చల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**





**మేడ్చల్ జవహర్ నగర్**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కారం లో పి.వి.ఎం బ్రదర్స్ రమేష్ , జగన్నాథ్ , శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శబరిమల మాజీ మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబ్రుద్రి చేతుల మీదుగా మహా గణపతి హెూమం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు మరియు భజన ప్రశాంత్ గురు స్వామి బృందం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్, జిట్ట శ్రీనివాస్ రెడ్డి, ఆలూరి రాజశేఖర్, బండకింది ప్రసాద్, నాయకులు కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొని ఆ అయ్యప్ప స్వామిని మనసారా స్మరించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# జవహర్ నగర్ లో ఘనంగా 68వ వర్ధంతి వేడుకలు

**మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా**



**మేడ్చల్ జవహర్ నగర్**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిఅంబేద్కర్ చౌరస్తా నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి నీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్,మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న, ప్రపంచ మేధావి నిజమేనా మార్గదర్శకుడు గొప్ప దర్శనికుడు అని ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శారద మనోహర్ రెడ్డి, బింగి లావణ్య సతీష్ గౌడ్,కుతాడి సాయి, జమాల్ పుర్ నవీన్, ప్రేమల శ్రీనివాస్, బల్లి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి..

/హైదరాబాద్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం మన దేశానికి స్వతంత్రత, సమానత్వం, మరియు న్యాయాన్ని అందించింది. కానీ కొన్ని దుష్ట శక్తులు ఈ రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నాయి. మన సమాజం సాధించిన పురోగతికి ఇది పెద్ద సవాల్ అవుతుంది. అందరం కలిసికట్టుగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత వహించాలి" అని అన్నారు.అంబేద్కర్ ఆశయాలు సాధ్యమయ్యే వరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం కోసం ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మత ప్రచారం చేసే వారిపై కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గురువారం రాత్రి 9గం. లకు ఇతర ప్రాంతాలకు చెందిన గుర్తు తెలియని సుమారు 100మంది మత ప్రచారకులు భయంకరమైన డీజే శబ్దాలతో వికృత చేష్టలతో హిందూ మనోభావాలను కించపరిచే విధంగా పాటలు నృత్యాలు చేయడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకుని హుటాహుటిన అబ్బాపూర్ గ్రామానికి తరలివెళ్లి అక్కడ జరుగుతున్న హిందూ వ్యతిరేక కార్యక్రమాన్ని అడ్డుకుని అనంతరం అక్కడి గ్రామస్తులతో కలసి జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారిని చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ ఈ కార్యక్రమంలో గన్ను వెంకటరెడ్డి, లక్ష్మరెడ్డి, పరమేష్ రెడ్డి ,నర్సింహా రెడ్డి, మహేందర్ రెడ్డి, జంగం పరుశరామ్, జంగిల్ ఆంజనేయులు, తొంటి బీరయ్య ,కోటేష్, గణవేణి అజయ్ ,చిప్ప కిరణ్, నాగరాజు, సంపత్ ,పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

- **మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేయర్ అజయ్ యాదవ్**

/మేడ్చల్ మల్కాజ్గిరి, బోడుప్పల్, డిసెంబర్ 06: భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి పురస్కరించుకొని బోడుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్,చీరాల నరసింహ, సీసా వెంకటేష్ గౌడ్,కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ బ్రహ్మన్న గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన విశ్వం గుప్త,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సమంత యాదవ్, మేడ్చల్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఆసర్ల మౌనిక బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు...

రామగుండం: రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని నుండి పిడియస్ రైస్ అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో, ఎస్ఐ రాజేష్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిన్న రాత్రి సమయం లో గంగా నగర్ వద్ద గోదావరిఖని నుండి వస్తున్న టాటా ఏసీ ట్రాలీ నెంబర్ AP 15 TA 8728 లో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటల్ల పిడిఎస్ రైస్ ని పట్టుకోవడం జరిగింది . పట్టుకున్న నిందితున్ని పిడిఎస్ రైస్ ని ఎక్కడికి తీసుకెళుతున్నావు అని విచారించగా మహారాష్ట్రకు తీసుకెళుతున్నానని నిందితుడు తెలిపినాడు.తింగకూనాంజిదప్ప దర్గన్. తండ్రిపేరు రాము 25 సం" మంచిర్యాల నివాసి తదుపరి విచారణ నిమిత్తం స్వాధీనపరుచుకున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, టాటా ఏసీ ట్రాలీ ఆటోను మరియు నిందితుడిని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.

# మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

- **మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు**
- **జనరల్ సెక్రటరీ చింతల నిర్మల రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 07: కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీ భవనంలో హర్షం వ్యక్తం చేసిన మహిళలుహైదరాబాద్ నాంపల్లి గాంధీ భవనంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి మహిళా కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు. జనరల్ సెక్రటరీ చింతల నిర్మల రెడ్డి. అధ్వర్యంలో ముఖ్యమంత్రికి క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 6 గ్యారంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేస్తూ దిగ్విజయంగా సంవత్సరం కాలం ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు గాంధీ భవనంలో సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

# డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ అద్భుతమైన సేవలు: కొంకటి

/పెద్దపల్లి: శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగం, మహిళలకు ఓటు హక్కు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి న్యాయం చేసేలా చట్టబద్ధమైన రిజర్వేషన్ వంటి అనేక పనులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామిల్ల బాపు దళిత లిబరేషన్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్, శ్రీ ఈర్ల సురేందర్ ఎక్స్ ఎంపిటిసి పెరక రాజేశం, అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బి వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ జే. రాజశేఖర్, వసతి గృహ సంక్షేమ అధికారులు కే శ్రీనివాస్, ఎన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన నల్ల మనోహర్ రెడ్డి...

కాల్వ శ్రీరాంపూర్: పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ (మం) పందిళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని నల్ల మనోహర్ రెడ్డి అనంతరం పెద్దపల్లి (మం) అందుగులపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయ దర్వాజా ప్రతిష్ఠాపన కార్యక్రమ లో పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాఘవపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు నల్ల ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఎంపీ ఘన నివాళి...

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భం గా, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఢిల్లీలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీ మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక హక్కులు అందాయి. ఈ హక్కులను మరియు రిజర్వేషన్లను కాపాడటం మనందరి బాధ్యత. రాజ్యాంగానికి అనుగుణంగా దేశ ప్రజల ప్రయోజనాల కోసం నేను నా వంతు కృషి చేస్తాను" అని పిలుపునిచ్చారు.

# రెండో టెస్ట్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా రోహిత్, శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఇండియా, ఆస్ట్రేలియా మధ్య శుక్రవారం (నేడు) రెండో టెస్ట్ మొదలైంది. అడిలైడ్ వేదికగా జరుగుతోన్న ఈ టెస్ట్‌లో టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నది.రెండో టెస్ట్ కోసం తుది జట్టులో టీమిండియా మూడు మార్పులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. తండ్రిగా మారడంతో తొలి టెస్ట్‌కు రోహిత్ దూరమయ్యాడు. అతడి స్థానంలో బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. రోహిత్ తో పాటు గిల్, అశ్విన్ కూడా తుది జట్టులోకి వచ్చారు. ఈ ముగ్గురి రీఎంట్రీతో ధ్రువ్ జురేల్, దేవ్‌దత్ ఫడిక్కల్‌తో పాటు సుందర్ పెవిలియన్‌కు పరిమితమయ్యారు.బ్యాటింగ్ లైనప్... రోహిత్, గిల్ రీఎంట్రీతో భారత బ్యాటింగ్ లైనప్ మరింత బలంగా మారింది. రెండో టెస్ట్‌లో జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రోహిత్ శర్మ తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్ దిగబోతున్నాడు. భారత ఇన్నింగ్స్‌ను జైస్వాల్, కేఎల్ రాహుల్ ఆరంభించబోతున్నారు.బుమ్రాపైనే ఆశలు...తొలి టెస్ట్‌లో అదరగొట్టిన బుమ్రాపైనే భారత్ బలంగా ఆశలు పెట్టుకుంది. రెండో టెస్ట్‌లో బుమ్రా జోరు చూపిస్తే ఆస్ట్రేలియాకు కష్టాలు తప్పవు. ఫామ్‌లోకి రావడం భారత్‌కు సానుకూలంగా మారింది. తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్‌తో పాటు కోహ్లి సెంచరీలతో అదరగొట్టారు.ఒక్క మార్పు...మరోవైపు ఆస్ట్రేలియా కూడా తుది జట్టులో ఓ మార్పు చేసింది. హేజిల్‌వుడ్ స్థానంలో స్కాట్ బోలాండ్‌ను ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ ఎంపికచేసింది. తొలి టెస్ట్‌లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఆస్ట్రేలియా బరిలోకి దిగుతోంది.టాస్ గెలిచిన టీమ్...ఆడిలైడ్ టెస్ట్‌లో ఇప్పటివరకు తొలుత టాస్ గెలిచిన జట్టు ఎక్కువ సార్లు విజయం సాధించింది. డే అండ్ నైట్ టెస్టుల్లో ఇదే రిజల్ట్ వచ్చింది. ఇప్పటివరకు టీమిండియా నాలుగు పింక్ బాల్ టెస్టులు ఆడగా మూడింటిలో గెలిచింది. ఆడిలైడ్ వేదికగా జరిగిన టెస్ట్‌లోనే ఓడింది.ఇండియా తుది జట్టు ఇదే...యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రిషబ్ పంత్, నితీష్ రెడ్డి, శుభ్‌మన్ గిల్, అశ్విన్, బుమ్రా, సిరాజ్, హర్షిత్ రాణా.ఆస్ట్రేలియా తుది జట్టు ఇదే... ఉస్మాన్ ఖవాజా, మెక్‌స్వీనే, లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ క్యారీ,స్కాట్ బోలాండ్.

# గులాబీ పోరులో విజేత ఎవరో?.. 9.30 నుంచి భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు



ఎ ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే పెర్త్‌పై జెండా ఎగరేసిన టీమ్‌ఇండియా..అడిలైడ్‌లోనూ అదే పునరావృతం చేయాలన్న పట్టుదలతో ఉంది. గులాబీ బంతితో జరిగే ఈ డే అండ్ నైట్ టెస్టులో ఆధిపత్యం ఎవరిదో తేలనుంది. క్రితంసారి ఇక్కడే 36 పరుగులకు ఆలౌటై అప్రతిష్ఠ మూటగట్టుకున్న టీమ్‌ఇండియా ఈసారి పక్కా ప్రణాళికతో బరిలోకి దిగుతున్నది. ఆసీస్ బౌలింగ్ దాడిని దీటుగా ఎదుర్కొనేందుకు సర్వశక్తులతో సమాయత్తమైంది. ఓపెనింగ్‌లో రాహుల్ రాక ఖరారు కాగా, కెప్టెన్ రోహిత్ మిడిల్‌కు పరిమితం కానున్నాడు. గాయపడ్డ హాజిల్‌వుడ్‌కు బదులు బోలాండ్ ఆసీస్ తుది జట్టులోకి రానున్నాడు.బీజీటీ టోర్నీలో రెండో టెస్టుకు అడిలైడ్‌లో తెరలేవనుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలయ్యే ఈ గులాబీ పోరు అభిమానులకు సరికొత్త అనుభూతి కల్గించనుంది. చాలా రోజుల తర్వాత డే అండ్ నైట్ టెస్టు ఆడబోతున్న టీమ్‌ఇండియా అందుకు తగ్గట్లు ప్రాక్టీస్‌లో చెమటోడ్చింది. రెండో టెస్టుకు ముందు పీఎం లెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్ ఆకట్టుకుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 1-0 ఆధిక్యంలో ఉన్న భారత్..అడిలైడ్‌లోనూ తమ ప్రతాపం చూపించేందుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. పెర్త్‌కు భిన్నంగా స్పిన్‌కు అనుకూలించే అవకాశమున్న అడిలైడ్ పిచ్ ఎవరికి సహకరిస్తుందో చూడాలి. రోహిత్‌శర్మ రాకతో టీమ్‌ఇండియా తుది జట్టులో మార్పులు, చేర్పులు చోటు చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఓపెనర్‌గా రాహుల్:పెర్త్ టెస్టు విజయమిచ్చిన ఆత్మవిశ్వాసంతో ఉన్న టీమ్‌ఇండియా..అడిలైడ్‌లో అదే కాంబినేషన్ కొనసాగించేందుకు మొగ్గుచూపుతున్నది. పెర్త్‌లో ఆసీస్ బౌలింగ్ దాడిని తిప్పికొడుతూ యశస్వి జైస్వాల్, రాహుల్ భారత రికార్డు విజయంలో కీలకమయ్యారు. ఇప్పుడు అదే రీతిలో ఆడిలైడ్‌లోనూ రాణిస్తే మనకు తిరుగుండకపోవచ్చు. ఈ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మ..గురువారం మీడియా భేటీలో దీనిపై స్పష్టతనిచ్చాడు. 'జట్టు విజయం కోసం టీమ్ మేనేజ్‌మెంట్ సూచలనకు అనుగుణంగా జైస్వాల్, రాహుల్ ఓపెనర్లుగా బరిలోకి దిగుతారు. నేను మిడిలార్డర్‌లో ఏదో ఒక స్థానంలో బ్యాటింగ్ వస్తాను.ప్రస్తుత ఫామ్ దృష్ట్యా ఈ కాంబినేషన్‌ను కొనసాగిస్తున్నాం. జట్టు గెలుపు అవసరాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. భవిష్యత్‌లో మార్పులు చోటు చేసుకునే చాన్స్ ఉంది' అని అన్నాడు. ఇదిలా ఉంటే దేవదత్ పడిక్కల్, ధృవ్ జురెల్‌కు బదులుగా రోహిత్, శుభ్‌మన్ గిల్ రాక ఖరారైంది. ఇక స్పెషలిస్టు స్పిన్నర్‌గా ఆల్‌రౌండర్ సుందర్‌ను కొనసాగిస్తారా లేక అశ్విన్ వైపు మొగ్గుచూపుతారో చూడాలి. పేసర్ల విషయంలో ఎలాంటి మార్పు చోటు చేసుకునే అవకాశాలు కనిపించడం లేదు. బుమ్రా, సిరాజ్, రానాకు తోడు ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌ను తుది జట్టులో చోటు నిలుపుకునే చాన్స్ ఉంది. అంతకుమించి మార్పులేమి ఉండకపోవచ్చు.

పుంజుకునేందుకు:సిరీస్‌లో ఎలాగైనా పుంజుకోవాలని చూస్తున్న ఆస్ట్రేలియా అందుకు తగ్గట్లు తమకు బాగా అచ్చొచ్చిన అడిలైడ్‌లో భారత్‌పై ఆధిపత్యం కోసం చూస్తున్నది. గతంలో ఇక్కడే టీమ్‌ఇండియాను 36 పరుగులకు పరిమితం చేసిన ఆసీస్..మళ్లీ ఇప్పుడు అదే పునరావృతం చేయాలని చూస్తున్నది. సొంతగడ్డపై ఆడిన 12 డే అండ్ నైట్ టెస్టుల్లో కంగారూలు ఒకే ఒక ఓటమి ఎదుర్కొవడం వారి ఆధిపత్యాన్ని చాటుతున్నది. గాయపడ్డ హాజిల్‌వుడ్ స్థానలో స్కాట్ బోలాండ్ రాక ఖరారు కాగా, మిచెల్ మార్ష్ బౌలింగ్‌పై సందిగ్ధత నెలకొన్నది. లబుషేన్, స్మిత్ పేలవ ఫామ్ జట్టును కలవరపెడుతున్నది. ఓపెనర్ మెక్‌స్వీని నిలదొక్కుకోవడంపై ఆసీస్ శుభారంభం ఆధారపడి ఉంది.

# ఆస్ట్రేలియాతో డే/నైట్ టెస్టులో తక్కువ స్కోరుకే భారత్ ఆలౌట్.. టాప్ స్కోరర్‌గా తెలుగు క్రికెటర్



ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా శుక్రవారం ప్రారంభమైన రెండో టెస్టులో భారత్ జట్టు తక్కువ స్కోరుకే ఆలౌటైంది. డే/నైట్ టెస్టు ఫార్మాట్‌లో పింక్ బాల్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేస్తున్న భారత్ జట్టు 44.1 ఓవర్లలోనే 180 పరుగులకి కుప్పకూలిపోయింది.6 వికెట్లు పడగొట్టిన స్టార్క్‌టీమ్‌లో తెలుగు క్రికెటర్ నితీశ్ రెడ్డి 42 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లు పడగొట్టి భారత్ పతనాన్ని శాసించగా.. పాట్ కమిన్స్, బోలాండ్ చెరో రెండు వికెట్లు తీశారు.

కెరీర్‌లో తొలిసారి పింక్ బాల్‌తో టెస్టు ఆడిన యశస్వి జైశ్వాల్ కనీసం పరుగుల ఖాతా కూడా తెరవకుండానే డకౌటవగా.. కేఎల్ రాహుల్ (31), శుభమన్ గిల్ (31) కాసేపు నిలకడగా ఆడారు. ఈ జంట రెండో వికెట్‌కి 69 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది.

కోహ్లీ, రోహిత్ ఫెయిల్‌కానీ.. ఈ ఇద్దరూ 12 పరుగుల వ్యవధిలోనే పెవిలియన్‌కి చేరిపోగా.. విరాట్ కోహ్లీ (7), రోహిత్ శర్మ (3) కూడా తక్కువ స్కోరుకే ఔటైపోయారు. ఆదుకుంటాడని ఆశించిన రిషబ్ పంత్ (21) కూడా చేతులెత్తేయడంతో.. భారత్ జట్టు 150 పరుగులైనా చేస్తుందా? అనిపించింది.పరువు నిలిపిన వైజాగ్ కుర్రాడుఈ దశలో విశాఖపట్నం కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి 54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లు బాది 42 పరుగులు చేశాడు. అతనికి రవిచంద్రన్ అశ్విన్ (22) కాసేపు సహకారం అందించాడు. అశ్విన్ ఔట్ తర్వాత హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా జీరోకే వరుసగా ఔటైపోగా.. ఆఖర్లో సిరాజ్ (4) ఒక బౌండరీ మాత్రమే కొట్టగలిగాడు. నితీశ్ రెడ్డి ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు.సిరీస్‌లో ఆధిక్యంలో భారత్ఆస్ట్రేలియాతో బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టులను అక్కడ భారత్ జట్టు ఆడుతోంది. ఇప్పటికే పెర్త్ వేదికగా ముగిసిన తొలి టెస్టులో 295 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. ప్రస్తుతం సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో కొనసాగుతోంది.

## జైస్వాల్ డకౌట్ - నిరాశపరిచిన కోహ్లి, రోహిత్ - పింక్ బాల్ టెస్ట్‌లో టీమిండియాకు పేలవ ఆరంభం



పింక్‌బాల్ టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు పేలవ ఆరంభం దక్కింది. అడిలైడ్ వేదికగా శుక్రవారం మొదలైన ఈ టెస్ట్‌లో టీమిండియా 80 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఫస్ట్ టెస్ట్ హీరోలు కోహ్లి, యశస్వి జైస్వాల్ దారుణంగా నిరాశపరిచారు.


ఫస్ట్ బాల్‌కే.ఈ సెకండ్ టెస్ట్‌లో టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నది. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ కోసం ఓపెనింగ్ స్థానాన్ని రోహిత్ శర్మ త్యాగం చేశాడు. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఇండియా ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. తొలి బంతికే టీమిండియాకు షాక్ తగిలింది. తాను ఎదుర్కొన మొదటి బాల్‌కే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో ఎల్‌బీడబ్ల్యూగా యశస్వి జైస్వాల్ ఔట్ అయ్యాడు.గిల్...రాహుల్.రాహుల్‌తో కలిసి గిల్ టీమిండియా స్కోరును ముందుకు నడిపించే ప్రయత్నం చేశాడు. క్రీజుతో పాతుకుపోతున్న టైమ్‌లోనే ఇద్దరు కేవలం ఎనిమిది పరుగులు వ్యవధిలోనే పెవిలియన్ చేరుకున్నారు. రాహుల్ 37, గిల్ 31 పరుగులు చేశారు. తొలి టెస్ట్‌లో సెంచరీతో ఫామ్‌లోకి వచ్చిన స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి వచ్చి రావడంతోనే ఫోర్ కొట్టి ఊపుమీద కనిపించాడు. ఎనిమిది బాల్స్‌లో ఏడు పరుగులు చేసిన కోహ్లి చెత్త షాట్ ఔట్ నిరాశపరిచాడు. స్టార్క్ బౌలింగ్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ మూడు వికెట్లు తీసుకున్నాడు.ప్రస్తుతం రిషబ్ పంత్, రోహిత్ శర్మ క్రీజులో ఉన్నారు. కడపటి వార్తలు అందేసరికి టీమిండియా పరుగులతో ఉంది. రోహిత్ శర్మ, రిషబ్ పంత్ పరుగులు చేశారు.గిల్, అశ్విన్.ఈ మ్యాచ్‌లో టీమిండియా తుది జట్టులో మూడు మార్పులు చేసింది. ధ్రువ్ జురేల్, వాషింగ్టన్ సుందర్, దేవ్‌దత్ పడిక్కల్ బదులు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, అశ్విన్ జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియా టీమ్ హేజిల్‌వుడ్‌ను తప్పించి బోడ్‌మన్‌ను జట్టులోకి తీసుకుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ప్రస్తుతం ప్రస్తుతం టీమిండియా 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

## కలిసిరాని మిడిల్ ఆర్డర్ తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మ ఫ్లాప్



**అడిలైడ్ :** ఆస్ట్రేలియాతో అడిలైడ్‌లో జరుగు తున్న డే అండ్ నైట్ టెస్టులో టీమిం డియా కష్టాల్లో పడింది. ఇవాళ డిన్నర్ తర్వాత ఇండియా అయిదో వికెట్‌ను కోల్పోయింది. కెప్టెన్ రోహిత్ శర్మ కేవలం 3 రన్స్ చేసి.. బోలాండ్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూ ఔట య్యాడు. పెర్త్ టెస్టుకు గైర్హాజరు అయిన రోహిత్.. రెండో టెస్టులో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. ఆరవ బ్యాటర్‌గా కోహ్లీ అవుటైన తర్వాత రోహిత్ క్రీజ్‌లోకి వచ్చాడు. కానీ ఆసీస్ స్పీడ్‌స్టర్లను ఎదుర్కోవడంలో రోహిత్ సక్సెస్ కాలేకపోయాడు. జైస్వాల్, రాహుల్ ఓపెనింగ్ జోడిని బ్రేక్ చేయవద్దు అన్న ఉద్దేశంతో రోహిత్ రెండో టెస్టుకు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు.తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు తొలి సెషన్‌లో తొలి బంతికే జలక్ తగిలింది. స్టార్క్ వేసిన ఫస్ట్ బాల్‌కే జైస్వాల్ డకౌటయ్యాడు. ఇక ఆ తర్వాత గిల్, రాహుల్ కాసేపు ఆసీస్ స్పీడ్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 69 రన్స్ వద్ద రెండో వికెట్ కోల్పోయింది భారత్. రాహుల్ 37 రన్స్ చేసి నిష్క్రమించాడు. అయితే ఆ తర్వాత కోహ్లీ, గిల్ కూడా వెంటవెంటనే పెవిలియన్ చేరుకున్నారు. గిల్ 31 రన్స్ చేయగా, కోహ్లీ ఏడు పరుగులకు ఔటయ్యారు. ప్రస్తుతం పంత్, నితీశ్ రెడ్డి క్రీజ్‌లో ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం ఇండియా 30 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 94 రన్స్ చేసింది.


## 3 ఓవర్లలో మూడు వికెట్లు.. క్యూకట్టిన కోహ్లి, రాహుల్, గిల్




**అడిలైడ్:** అడిలైడ్ టెస్టులో భారత్ కష్టాల్లో పడింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియాకు మిచెల్ స్టార్క్ షాకిచ్చాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే మంచి ఊపు మీదున్న జైస్వాల్‌ను బోల్తా కొట్టించాడు. ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్లముందు దొరకబట్టాడు. దీంతో ఖాతా తెరవకుండానే భారత్ మొదటి వికెట్‌ను కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన గిల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే పనిలో పడ్డాడు. ఇద్దరు నిలకడగా ఆడుతూ హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. అయితే 18.4వ ఓవర్‌లో రాహుల్‌ను మిచెల్ స్టార్క్ ఔట్ చేశాడు. 64 బాల్స్‌లో 37 రన్స్ చేసిన రాహుల్ నాథన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు.

గత మ్యాచ్‌లో సెంచరీ చేసి టచ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీ మరోసారి నిరాశపరిచాడు. 8 బంతులు ఎదుర్కొన్న కోహ్లీ.. 7 రన్స్ చేసి స్టార్క్ (20.1 ఓవర్) బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లో గిల్ (51 బంతుల్లో 31 రన్స్) కూడా ఔటయ్యాడు. దీంతో 3 ఓవర్ల వ్యవధిలోనే ముగ్గురు టాపార్డర్ బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు చేరడంతో టీమ్‌ఇండియా కష్టాల్లో కూరుకుపోయింది. ప్రస్తుతం రిషభ్ పంత్ (4), కెప్టెన్ రోహిత్ (1) క్రీజ్‌లో ఉన్నారు. 4 వికెట్ల నష్టానికి 82 రన్స్ చేసింది.

## మొదటి బంతికే వికెట్.. జైస్వాల్ డకౌట్ అడిలైడ్‌లో జరుగుతున్న



**అడిలైడ్:** అడిలైడ్‌లో జరుగుతున్న రెండో టెస్ట్‌లోనూ విజయంతో సిరీస్‌పై పట్టు సాధించాలన్న టీమ్‌ఇండియాకు ఆదిలోనే చుక్కెదురైంది. మంచి ఫామ్‌లో ఉన్న యువ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ డకౌటయ్యాడు. టాస్ గెలిచిన కెప్టెన్ రోహిత్.. బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో పెర్త్ టెస్ట్ విన్‌లో కీలక పాత్ర పోషించిన ఓపెనింగ్ జోడీ జైస్వాల్, రాహుల్ జంటను మళ్లీ రంగంలోకి దింపింది. అయితే తానాడిన ఫస్ట్ బాల్‌కే వికెట్ సమర్పించుకున్నాడు.మిచెల్ స్టార్క్‌కు వికెట్ల ముందు దొరికి డకౌట్‌గా వెనుతిరిగాడు. దీంతో మొదటి ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు దిగాల్సి వచ్చింది. అయితే వచ్చీ రాగానే తన బ్యాట్‌కు పనిచెప్పాడు గిల్. రెండు ఫోర్లు కొట్టి 7 బంతుల్లో 10 పరుగులు చేశాడు. ఇక కొత్త ఓపెనర్ కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడుతున్నాడు. 6 బాల్లు ఎదుర్కొన్నప్పటికి పరుగుల ఖాతా ఇంకా తెరవలేదు. ప్రస్తుతం 2.3 ఓవర్లు ముగిసే సరికి భారత్ వికెట్ నష్టానికి 10 రన్స్ చేసింది.భారత రాజ్యాంగ ప్రదాత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఎఫెక్ట్.. ఇక బెనిఫిట్ షోలు ఉండవన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో బుధవారం రాత్రి పుష్ప 2బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) గాయాలపాలై నిమ్స్?హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ టీం, థియేటర్ యాజమన్యాంపై కేసు కూడా నమోదు చేశారు పోలీసులు.తొక్కిసలాట ఘటన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఇక కొత్తగా విడుదలయ్యే సినిమాలకు బెన్‌ఫిట్ షోలకు అనుమతించమని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. ఈ



నేపథ్యంలో ఇకపై తెలంగాణలో ఉదయం 7 గంటలకే తొలి షో ఉండే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో సంక్రాంతి సీజన్‌లో విడుదల సినిమాలపై ప్రభావం పడే అవకాశం బాగానే ఉంది.సంధ్య థియేటర్ మూసివేతకు సిఫార్సు..సంధ్య థియేటర్ ఘటనపై ఇప్పటికే డీసీపీ మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ మూసివేతకు సిఫార్సు చేశాం. టిక్కెట్స్ తనిఖీల కోసం ప్రేక్షకులను ఒక్కసారిగా అనుమతించారు. థియేటర్ లోపల తొక్కిసలాటతో ఊపిరాడక అవస్థలు పడ్డారు. థియేటర్‌లో రేవతి, ఆమె కుమారుడు స్పృహ కోల్పోయారు.

# పుష్ప 2 ది రూల్ మ్యూజిక్‌లో 90 శాతం క్రెడిట్ నాదే కానీ దేవీ శ్రీ ప్రసాద్..

టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్లలో టాప్‌లో ఉంటాడు దేవీ శ్రీ ప్రసాద్ ఈ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించాడని తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్-సుకుమార్-దేవీ శ్రీ ప్రసాద్ ఆల్‌టైమ్ హిట్ కాంబినేషన్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ముగ్గురి కాంపౌండ్ నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచాయి.అయితే పుష్ప 2 ది రూల్ కంపోజిషన్ వచ్చేసరికి మేకర్స్‌కు, డీఎస్పీకి మనస్పర్థలు వచ్చాయని ఇప్పటికే నెట్టింట వార్తలు కూడా రౌండప్ చేస్తున్నాయి. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదని పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ కూడా చేశాడు దేవీ శ్రీ ప్రసాద్. తాజాగా పుష్ప 2కు పనిచేసిన మరో మ్యూజిక్ డైరెక్టర్ శ్యామ్ సీఎస్ కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి.పనిని మొదలుపెట్టేముందు నేను స్క్రిప్ట్‌ను చదవలేదు. ఎందుకంటే



ఎడిటింగ్ అయిన తర్వాత టీంలో జాయిన్ అయ్యా. అయితే నేను సినిమా మొత్తానికి సంగీతం అందించా. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతంలో మేకర్స్ కొంత భాగాన్ని ఉంచినప్పటికీ.. క్లైమాక్స్ ఫైట్‌తోపాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో 90 శాతం క్రెడిట్ నాదే.

పుష్ప 2 భారీ ప్రాజెక్ట్. ప్రేక్షకుల దృష్టికోణంలోనే సినిమాను తెరకెక్కించా. నేను పుష్ప 2 కోసం పైపు పరికరాలను ఉపయోగించాను. ఏఐని ఉపయోగించి వాయిస్‌ని సృష్టించి.. దాని ఇన్‌స్ట్రుమెంటల్‌గా మార్చాను. ఇది ఫ్రెష్ సౌండ్ ఫీల్ ఇస్తుంది. ప్రజలు ఈ సంగీతాన్ని ఆస్వాదిస్తారని ఆశిస్తున్నామని చెప్పుకొచ్చాడు శామ్ సీఎస్. అయితే ఈ సినిమా దేవిశ్రీ ప్రసాద్‌దేనని చెప్పిన శ్యామ్.. నిర్మాణ పనులు త్వరగా ముగించాల్సి రావడంతో మేకర్స్ తనను టీంలోకి తీసుకొచ్చారని చెప్పాడు.టైంకు పాట ఇవ్వలేదని కంప్లైయింట్స్..పాటలు లేటని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లేటని తనను అంటూనే ఉంటారని,. ఇప్పుడు కూడా ఫంక్షన్‌కు ఆలస్యంగా వచ్చానని ఫీలయ్యారని, ఈ విషయంలో తననేం చేయమంటారని తనదైన స్టైల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చురకలంటించాడు డీఎస్పీ.ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదన్నాడు దేవీ శ్రీ ప్రసాద్.

# రూమర్స్‌కు చెక్.. ఒకే ఫ్రేమ్‌లో ఐశ్వర్య అభిషేక్ జంట..



బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్ అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు.

తాజాగా ఈ రూమర్స్‌కు చెక్ పెడుతూ ఐశ్వర్య అభిషేక్ జంట ఒకే ఫ్రేమ్‌లో దర్శనమిచ్చారు. వీరిద్దరూ కలిసి తాజాగా ఓ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లు ధరించి ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఐశ్వర్య తల్లి బృంద్య, అను రంజన్‌తో కలిసి ఈ స్టార్ జంట సెల్ఫీలు దిగారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.కాగా, ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ జంట విడాకులు తీసుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనే ఐష్ నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లయ్యింది. అలాగే, ఒక్కగానొక్క కూతురు ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉన్నాడు. దీంతో ఈ జంట త్వరలో విడాకులు తీసుకోవడం ఖాయం అని అందరూ భావించారు. ఇంతలోనే ఇద్దరూ ఓ కార్యక్రమానికి హాజరై ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు.


# పుష్పరాజ్ డామినేషన్ కంటిన్యూ.. షారుక్ ఖాన్ జవాన్ రికార్డ్ బద్దలు..!

అల్లు అర్జున్ -సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజైన అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్క్రీనింగ్ అవుతోంది.ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్ఆర్ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్




సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్ డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్టగా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.
ఈ లెక్కన పుష్ప 2 బాక్సాఫీస్ రికార్డుల మోత ఖాయమని పుష్పరాజ్ చెప్పకనే చెబుతున్నాడు.మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

# కాలుతో సైకిల్ స్టాండ్ వేస్తున్న రామ్.. ఆసక్తి రేకెత్తిస్తోన్న రాపో 22 ఫస్ట్ లుక్




డబుల్ ఇస్మార్ట్ డిజాస్టర్ తర్వాత సినిమాల ఎంపికలో రూటు మార్చేశాడు రామ్ పోతినేని ఈ సారి ఎలాగైనా హిట్టు కొట్టాలని చూస్తున్న రామ్ కంప్లీట్ కొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు దర్శకత్వంలో రామ్ నటిస్తోన్న తాజా చిత్రం రాపో 22 మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా ఇటీవలే పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంఛ్ అయింది.మీకు సుపరిచితుడు.. మీలో ఒకడిని పరిచయం చేస్తామని మేకర్స్ చెప్పారని తెలిసిందే. తాజాగా అందరిలో ఒకడు రామ్ పాత్రను పరిచయం చేశారు. చేతిలో నోట్‌బుక్ పట్టుకుని కాలుతో సైకిల్ స్టాండ్ వేస్తున్న రామ్ లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఇంతకీ రామ్ ఈ చిత్రంలో స్టూడెంట్‌గా కనిపించబోతున్నాడా..? లేదంటే టీచర్‌గా మారి పాఠాలు చెప్పబోతున్నాడా.. ? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ల ద్వయం వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. మేరిక్రిస్మస్, మలైకొట్టై వాలిబన్ ఫేం సినిమాటోగ్రఫర్ మధు నీలకందన్ ఈ సినిమాకు పని చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. నేషనల్ అవార్డు విన్నింగ్ టెక్నీషియన్ అక్కినేని శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నాడు.

# రింగ్ కోసం పోటీపడిన చైతూ-శోభిత..



అక్కినేని నాగచైతన్య శోభిత ధూళిపాళ్ల వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరి వివాహ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పటికే నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా వేడుకలో భాగంగా ఇద్దరూ రింగ్ కోసం పోటి పడిన వీడియో బయటకు వచ్చింది. వేడుకల్లో భాగంగా వధూవరులకు నీటితో నిండిన ఓ కుండలో ఉన్న రింగ్ కోసం పోటీ పడ్డారు. ఎంతో సరదాగా సాగిన ఈ పోటీలో చివరికి చైతూనే గెలుపొందారు.

# ఆంటోనితో పెళ్లి.. అప్‌డేట్ ఇచ్చిన కీర్తి సురేశ

అగ్ర కథానాయిక కీర్తి సురేష్ తన చిరకాల మిత్రుడు ఆంటోనితో పెళ్లిపీటలెక్కేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇటీవల తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సందర్భంగా కీర్తి సురేష్ తన పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చారు. గోవాలో పెళ్లి జరుగుతుందని, త్వరలో



అన్ని వివరాలను వెల్లడిస్తానని చెప్పింది.అయితే, పెళ్లి డేట్ మాత్రం చెప్పలేదు ఈ 'మహానటి'. అయితే, తమిళ మీడియా నుంచి అందుతున్న సమాచారం మేరకు కీర్తి సురేశ్ వివాహం ఈనెల 12న జరగనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పెళ్లి టైమ్ దగ్గరపడుతుండటంతో ఈ చెన్నై బ్యూటీ తాజాగా గోవా ఫ్లైట్ ఎక్కేసింది ఓ మేరకు అప్‌డేట్ ఇస్తూ బోర్డింగ్ పాస్‌లను ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేస్తూ అని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది.ఇక కీర్తి సురేష్‌ను పెళ్లాడబోతున్న ఆంటోని ఆమె కాలేజీ స్నేహితుడు.
దాదాపు 15 ఏండ్లుగా వీరిమధ్య మంచి స్నేహసంబంధాలున్నాయి. ఇద్దరి కుటుంబాలు కూడా సన్నిహితంగా ఉంటాయని తెలిసింది. ఆంటోని కేరళలో వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ రివాల్వర్ రీటా, బేబీ జాన్ చిత్రాల్లో నటిస్తున్నది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861